RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 02 జూన్ 2026 మంగళవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:22 సంచిక:2



ప్రజాబలం


02 జూన్ 2026 మంగళవారం

# జెన్ జీ గేమ్ ఛేంజర్ అవుతుందా

సమకాలీన రాజకీయాల మీద.. వర్తమాన అంశాల మీద విశ్లేషణలు ఒక యాంగిల్ లో బాగుంటుంది. మరొక యాంగిల్ లో విమర్శలకు కారణమవుతూ ఉంటుంది.దక్షిణాసియా వ్యాప్తంగా జనరేషన్ జెడ్ ఎదుగుదల రాజకీయాలను పూర్తిగా మారుస్తోంది. సుమారుగా 1990 దశకం చివరి నుండి 2010ల మధ్య జన్మించిన జెన్ జీ, పూర్తిగా స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా యుగంలో పెరిగిన మొదటి తరం. గత తరాలలాగ కాకుండా, వీరు రాజకీయ పార్టీల పట్ల తక్కువ నమ్మకం కలిగి ఉంటారు. కేవలం సమస్యలను బట్టి వీరి ఆలోచనా దృక్పథం ఉంటుంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఎక్కువగా కనెక్ట్ అయి ఉంటారు. ఇప్పటికే బంగ్లాదేశ్, నేపాల్ వంటి పొరుగు దేశాలలో ప్రభుత్వాలను జెన్ జీ కుదిపేసింది. ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కులైన జనాభాను కలిగిన దేశాలలో భారత్ ఒకటి. ఇక్కడ కూడా జెన్ జీ ఒక ప్రధాన రాజకీయ శక్తిగా మారగలదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తమిళనాడులో నటుడు జోసెఫ్ విజయ్ సాధించిన విజయం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది. అతని విజయం చాలా మంది సాంప్రదాయ రాజకీయ నాయకులను ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే ఇది పాత ఎన్నికల సూత్రాలను సవాలు చేసింది. విజయ్ సాంప్రదాయ ప్రచారాల కంటే డిజిటల్ ప్రచారం, యువతను ఆకర్షించడంపై ఫోకస్ చేశారు. దశాబ్దాలుగా ఉన్న పార్టీల నుంచి విమర్శలు, వ్యక్తిగత ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగినప్పటికీ, పెద్ద సంఖ్యలో యువ ఓటర్లు అతనికి మద్దతు తెలిపారని ఎన్నికల అనంతర విశ్లేషణలు తెలుపుతున్నాయి. భారత్‌లో పెరుగుతున్న జెన్ జీ రాజకీయ ప్రభావానికి ఇది నిదర్శనమని చాలా మంది పరిశీలకులు భావించారు.దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు మారాలని.. కచ్చితంగా విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని సూచించారు. ఒక యాంగిల్ లో ఇది కరెక్ట్. బంగ్లాదేశ్లో.. నేపాల్ ప్రాంతంలో ఉద్యమాలు వచ్చిన విషయం కూడా కరెక్టే. కానీ బంగ్లాదేశ్లో ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రజల కోసం పనిచేస్తుంది.. నేపాల్ లో అక్కడి ప్రధాని ఏ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.. పార్లమెంట్ సమావేశం జరుగుతుంటే మధ్యలో నుంచి వెళ్లిపోయారు.. ఇటువంటి జన్ జెడ్ నాయకత్వం ఏ మేరకు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతోంది..యువతలో ఆవేశం ఉంటుంది కరెక్టే.. కానీ ఆవేశం ఆలోచనను తొక్కిపడేస్తుంది కదా.. తాత్కాలిక ఆగ్రహాలు వేరు.. శాశ్వత ఆలోచనలు వేరు. నరేంద్ర మోడీ యువతతో కనెక్ట్ అవుతున్నారు. అలాగని యువత మాత్రమే నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకోవడం లేదు. ఈ దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉంది కాబట్టి.. యువత ఆకాంక్షలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం యువతరం ఆవేశంలోనే రాజకీయ పార్టీలు పాలిటిక్స్ చేస్తే.. మిగతా వర్గాల ప్రజలు ఏమైపోవాలి.. వారు ఎక్కడికి వెళ్లాలి..ఏ ప్రభుత్వానికి అయినా సరే ప్రజలను పూర్తిగా సంతృప్తి పరిచే అవకాశం ఉండదు. ఎందుకంటే ప్రజల్లో భిన్న వర్గాలు ఉంటారు . వారి ఆకాంక్షలు వేరే విధంగా ఉంది. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు మాత్రమే చేస్తాయి. ఎందుకంటే అధికారంలో ఉన్న నాయకుల దగ్గర మంత్రదండాలు ఉండవు. ఇక ఈ తరం యువత విషయానికి వస్తే.. వారు సోషల్ మీడియా ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. ప్రతిదీ కూడా క్షణాల్లోనే జరిగిపోవాలని అనుకుంటున్నారు. కానీ ఇక్కడ సీనియర్ జర్నలిస్టులు తెలుసుకోవాల్సిన విషయం ఒకటి ఉంది.ఆ యువత కూడా ఒక్క రోజులోనే యుక్త వయసుకు రాలేదు. అనేక పరిణామాలు.. అనేక దశలను దాటుకుని ఇక్కడ దాకా వచ్చారు. ప్రభుత్వంలో కావచ్చు.. పరిపాలన విధానంలో కావచ్చు లోపాలు ఉంటే ఉండవచ్చు. లోపాలు లేవని చెప్తే అది బూతు అవుతుంది. రాజకీయాలు కూడా పూర్తి వ్యాపారమయం గా మారిపోయాయి.. అందువల్లే ఎవరూ ప్రజలకు సేవ చేయాలని అనుకోవడం లేదు. ప్రజలు మాత్రం డబ్బులు స్వీకరించకుండానే ఓట్లు వేస్తున్నారా.. తమిళనాడు ఎన్నికల్లో కూడా డబ్బులు తీసుకొని ఓట్లు వేశారు. విజయ్ పార్టీ ఎన్నికల్లో డబ్బులు పంచక పోయి ఉండవచ్చు. కానీ అధికారాన్ని దక్కించుకునే క్రమంలో పుష్ప స్టైల్ లో సోఫాలు పంపిణీ చేసిన విషయాన్ని మర్చిపోకూడదు కాక్రోచ్ పార్టీలు మఘ లో పుడతాయి.. పుబలో ముగిసిపోతాయి. ఈ దేశంలో అన్న హజారే కాంగ్రెస్ గవర్నమెంటు అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం చేశారు. నాడు యువత కూడా ఆయనకు అండగా నిలిచింది. ఆ తర్వాత ఆ ఉద్యమం ఏమైపోయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముందుగానే చెప్పినట్టు ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు.. ఆలోచనతో తీసుకునే విధానాలు వేరుగా ఉంటాయి. కేవలం యువత ఆవేశాన్ని పరిగణనలోకి తీసుకొని రాజకీయాలు చేయడం అంటే.. కుక్కతోక పట్టుకొని గోదావరిని ఈదినట్టే ఉంటుంది.ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ వ్యవస్థలలో భారతదేశం ఒకటి. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా మిలియన్ల మంది ఉచిత రేషన్ ప్రయోజనాలు, వైద్యంలో రాయితీ, స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్‌లు, ఆర్థిక సహాయాన్ని పొందుతున్నారు. ఇటువంటి విస్తృతమైన సంక్షేమ నిర్మాణాలు పూర్తి రాజకీయ పతనానికి దారితీసే అవకాశాలను తగ్గిస్తాయి. రాజకీయ అధికారం కూడా విస్తృతంగా ఉంటుంది. పార్లమెంటు నుండి గ్రామ పంచాయతీల వరకు క్రమం తప్పకుండా ఎన్నికలు జరుగుతాయి. మిలియన్ల మంది ఎన్నికైన ప్రతినిధులు పాలనలో పాల్గొంటారు. ఈ లోతైన ప్రజాస్వామ్య నిర్మాణం ప్రజలు తమ అసంతృప్తిని పూర్తిగా తిరస్కరించకుండా వ్యక్తం చేయడానికి వారికి అవకాశాలు కల్పిస్తుంది. మరో ప్రధాన వ్యత్యాసం భారత సంస్థల స్థిరత్వం. పలు పొరుగు దేశాలలాగ కాకుండా, భారత సైన్యం పూర్తిగా కేంద్రం నియంత్రణలో ఉంది. న్యాయవ్యవస్థలో జాప్యంపై తరచుగా విమర్శలు వస్తున్నప్పటికీ, చాలా మంది పౌరులు ఇప్పటికీ రాజ్యాంగ సంస్థలు, ఎన్నికలపై నమ్మకాన్ని కలిగి ఉన్నారు.భారతదేశంలో వైవిధ్యం కూడా ఒక కారకంగా పనిచేస్తుంది. దేశవ్యాప్త యువజన ఉద్యమం అంత సులభంగా రాజకీయాలను శాసించలేదు. భారత్ చాలా పెద్ద దేశం. సాంస్కృతికంగా వైవిధ్యమైనది. ప్రాంతీయ భాషలు, గుర్తింపు, స్థానిక రాజకీయ సమస్యలు రాష్ట్రాల వారీగా చాలా భిన్నంగా ఉంటాయి. ఒక రాష్ట్రంలో విజయవంతమైన ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాపించే అవకాశాలు తక్కువే.యువత నిరాశకు గురికావడానికి పలు కారణాలు ఉన్నాయి. వంశపారంపర్య రాజకీయం ఇప్పటికీ ప్రజలలో ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. రాజకీయ అధికారం కొన్ని కుటుంబాలు, స్థిరపడిన గ్రూపుల పరిధిలోనే కేంద్రీకృతమై ఉందని జెన్ జీ భావిస్తున్నారు. మరింత పారదర్శకత, జవాబుదారీతనాన్ని ఆశించే విద్యావంతులైన యువతను అవినీతి కూడా నిరాశపరుస్తూనే ఉంది. పేలవమైన పాలన అధికార పార్టీలకు పదేపదే పరాజయాలను రుచి చూపించింది. అసమర్థులుగా భావించే నాయకులను ఎన్నికల్లో ఓడించేందుకు భారత ఓటర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పడానికి ఫలితాలే నిదర్శనం సాంప్రదాయ పార్టీలు నిరుద్యోగం, అవినీతి, వేగంగా మారుతున్న తరం ఆకాంక్షలను పరిష్కరించడంలో విఫలమైతే.. మొదట వంశపారంపర్య రాజకీయాలకు ముగింపు పలకాలి.

# ప్రజావాణిలో (129) ఫిర్యాదులు స్వీకరణ





**రంగారెడ్డి జిల్లాప్రజాబలం ప్రతినిధి** ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పెండింగులో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (129) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని అధికారులకు స్పష్టం చేశారు.

ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు చెందిన (28) దరఖాస్తులు, ఇతర శాఖలకు చెందిన (101) దరఖాస్తులు, మొత్తం (129 ) దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జూన్ 2 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న "పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ అవగాహన వారోత్సవాలను" విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు.

"ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఒక సమర్థవంతమైన వేదిక. ప్రజల వినతులపై అధికారులు స్పందనాత్మకంగా వ్యవహరించి త్వరితగతిన పరిష్కారం చూపాలి. అదే విధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం, పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 90% ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును లక్ష్యానికి రెండు రోజులలో చేరుకోవాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జూన్-01, ప్రజాబలం ప్రతినిధి:**జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను రెండు రోజులలో 90 శాతానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీపై సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో పీపీబీ హోల్డర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా ఫార్మర్ రిజిస్ట్రీ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును 90 శాతానికి చేర్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకొని అధికారులు కృషి చేయాలని, 2 రోజులలో లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా నమోదు శాతం తక్కువగా ఉన్న క్లస్టర్లపై ప్రత్యేక దృష్టి సారించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏడిఏ అంజని, ఏవోలుతదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల పారంభోత్సవాలు

## లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన అధికారులు





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 1:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహ ప్రవేశాల మహోత్సవం జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో జరిగింది. మూడ్చింతలపల్లి కేశవరం గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మార్కెటింగ్ చైర్మన్ నరసింహులు యాదవ్ గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆర్టిఏ కమిషన్ సభ్యులు జైపాల్ రెడ్డి లు లబ్ధిదారులతో కలిసి ఘనంగా ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. జిల్లాలోని ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను అధికారులు ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. ఇందులో భాగంగానే రంగురంగుల పూలతో, మామిడి తోరణాలతో, అందమైన రంగవల్లులతో ఇందిరమ్మ ఇళ్లను చూడచక్కని రీతిలో లబ్ధిదారులు ముస్తాబు చేసుకుని తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. కేశవాపూర్ లోని చిట్టి మిల రేణుక మేర్పాటి పద్మ బుడిగే మల్లేష్ మోరుగంటి వెంకటేష్ బుట్టెం గారి కృష్ణారెడ్డి లబ్ధిదారులకు గృహప్రవేశాలు నిర్వహించారు. సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పట్లూర్ కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ చాట్ల రాకేష్

## సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్, గ్రామ సర్పంచ్ పరుశురాం

**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 1 (ప్రజాబలం)**





**వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం శాసనసభ్యులు తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకుపట్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశము ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు పట్లూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు అందరి సమక్షంలో విలేజ్ ప్రెసిడెంట్గా చాట్ల రాకేష్ ను ఎన్నుకోవడం జరిగిందని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్, గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు పెద్దలు సీనియర్ నాయకులు విలేజి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నెరవేరుస్తానని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నూతనంగా ఎన్నికైన విలేజ్ ప్రెసిడెంట్ చాట్ల రాకేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దలు సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు ప్రజెంట్ వార్డు మెంబర్లు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సమావేశానికి హాజరై మన గ్రామ అభివృద్ధిలో భాగంగా విలేజ్ ప్రెసిడెంట్ చాట్ల రాకేష్ ను ఎన్నుకునే విధానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియపరుస్తున్నానని కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ తెలిపారు

RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 02 జూన్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:2

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

**ఏ గూడెంలో గుడిసె లేకుండా పక్కా ఇల్లు నిర్మిస్తాం...**
**ఇందిరమ్మ ఇల్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పూర్తి చేయాలి**
**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**







జూన్ 1, 2026:రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కొలాం కొరారి గ్రామపంచాయతీలోని కొత్తగూడ గ్రామంలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క) జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేకానంద, పార్లమెంటు సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు, జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మీ, గ్రామ సర్పంచ్ మడావి సంపాబాయి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆదివాసి బిడ్డలందరికీ ప్రభుత్వం నుంచి అమలు చేసే ప్రతి పథకాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వెనుకబడిన ప్రాంతంగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, ఆదివాసీల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఆదివాసీల జీవితాలలో వెలుగులు నింపుతామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరిగిందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ సమన్వయంతో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని గూడాలు, ఆదివాసి ప్రాంతాలలో ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు కేటాయించి అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏ గిరిజన గూడెంలో గుడిసె లేకుండా పక్క ఇండ్లు నిర్మిస్తామని, అర్హత గల ప్రతి ఒక్కరికి ఇల్లు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు 2వ విడత కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఇక్కడి నుండి ప్రారంభిస్తున్నామని, 1 లక్ష ఇండ్లు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని, 2 లక్షల 50 వేల ఇండ్లతో 2వ విడత కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి అర్హత గల ప్రతి ఆదివాసి గిరిజనులకు ఇల్లు కేటాయించి నిర్మించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలను ఇంటి పెద్దగా గుర్తించి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేస్తూ స్వయం సహాయక సంఘాల మహిళల రుణ పరిమితిని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వివిధ వ్యాపార రంగాలలో భాగస్వాములను చేయడం జరుగుతుందని, మహిళలను బస్సులకు యజమానులను చేస్తూ రాష్ట్రంలో 1 వేయి బస్సులను కేటాయించడం జరిగిందని, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణలో మహిళలకు అవకాశం కల్పించి ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇల్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హత గల ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తున్నామని, ఇందిరమ్మ ఇల్లు పొందిన వారు ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. పోటీ ప్రపంచంలో విద్య ఎంతో అవసరమని, ఆదివాసి గిరిజనులు తమ పిల్లలను తప్పకుండా చదివించుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలు తమ సంపాదనను పొదుపు చేసుకోవాలని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని తెలిపారు.

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను తెలుసుకొని సమకూర్చేందుకు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు. అర్హత గల ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేసి గూడు కల్పించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో మారుమూల గ్రామానికి వచ్చి ఇందిరమ్మ ఇండ్లు 2వ విడత కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు.

రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసి పి వి టి జి గూడాలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. కూడు - గూడు - గుడ్డ అందించడంతో పాటు పిల్లలందరికి సరైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు కేటాయించడం జరిగిందని, జిల్లాలో జనాభా ప్రాతిపదికన అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

కొలాం కొరారి గ్రామపంచాయతీలోని కొత్తగూడ గ్రామంలో గల సిడం కన్నీబాయి, టేకం పగ్గుబాయి, ఆత్రం పోచుబాయి లకు చెందిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేశారు. అనంతరం గ్రామంలో షియర్ వాల్ సాంకేతికతతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.

## నీట్ రీ-టెస్ట్‌పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు..
## సీబీటీ పిటిషన్ తిరస్కరణ

**నీట్ రీ-టెస్ట్‌ను కంప్యూటర్ విధానంలో నిర్వహించాలన్న పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు**
**జూన్ 21న ఓఎంఆర్ పద్ధతిలోనే పరీక్ష యథాతథంగా జరుగుతుందని స్పష్టం**
**ఈ దశలో మార్పులు చేయడం నిర్వహణాపరంగా కష్టమని కోర్టు వ్యాఖ్య**

నీట్ (యూజీ) 2026 రీ-టెస్టును కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. దీంతో, ముందుగా నిర్ణయించిన ప్రకారం జూన్ 21న ఓఎంఆర్ విధానంలోనే ఈ పరీక్ష జరగనుంది. ఈ మేరకు ఆర్జేడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.

ఈ దశలో పరీక్షా విధానాన్ని మార్చడం వల్ల తీవ్రమైన నిర్వహ ణాపరమైన సవాళ్లు ఎదురవు తాయని కోర్టు అభిప్రాయపడింది. సమయాభావం, ఎన్టీఏపై ఉన్న ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. "ఇలాంటి అభ్యర్థనలను గతంలోనే తిరస్కరించాం. ఈ అంశాన్ని వెకేషన్ తర్వాత జులైలో విచారిస్తాం" అని జస్టిస్ నరసింహ స్పష్టం చేశారు.మే 3న జరిగిన నీట్ (యూజీ) 2026 పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో దాన్ని రద్దు చేసిన



విషయం తెలిసిందే. వాట్సాప్‌లో సర్క్యులేట్ అయిన 'గెస్ పేపర్'లోని సుమారు 120 ప్రశ్నలు అసలు ప్రశ్నపత్రంతో సరిపోలడం తో ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరుగుతోంది. 22 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 21న జరిగే రీ-టెస్ట్ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) బహుళస్థాయి అథెంటికేషన్, పటిష్ఠ నిఘా వంటి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. మరోవైపు, నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు 2027 నుంచి నీట్ (యూజీ)ని సీబీటీ విధానంలో నిర్వహించేందుకు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఎన్టీఏ కోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో పరీక్ష విధానంపై విద్యార్థులకు స్పష్టత లభించింది.

**నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

## మంత్రి దుడిళ్ల శ్రీధర్ బాబు



**ప్రజాబలం ప్రతినిధి** నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుడిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కాటారం, మల్హర్, మహాదేవపూర్, మహా ముత్తారం మండలాలకు చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని ఈ రోజు పెద్ద ఎత్తున నాలుగు మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మంజూరైన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో అర్హులకు లబ్ధి జరగలేదని ఈ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు.

రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడ ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఒక సంవత్సరంలో 20 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలను మహిళలకు అందించామని తెలిపారు. మహిళలను బస్సులకు అధిపతులు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. మూడు విడుదల లబ్ధిదారుల అకౌంట్లో డబ్బు జమవుతుందని పూర్తి పారదర్శకంగా 360డిగ్రీల లో ఏఐ టెక్నాలజీ ద్వారా లబ్ధిదారుల విచారణ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఇందిర మహిళల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాల అందజేసి నిర్మాణం పూర్తి చేసేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.

ఈ రోజు మొదటి విడతలో నిర్మాణాలు జరిపిన ఇందిరమ్మ ఇళ్లను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డిఓ రవీందర్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామి పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, పిఎసిఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై కన్నెత్తి చూడని టాలీవుడ్

విజయవాడ, జూన్ 1, అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. మొన్నటి వరకు ఏపీ రాజధాని ఏది అంటే చెప్పుకునే పరిస్థితిలో ప్రజలు ఉండేవారు కాదు. కానీ ఇప్పుడు మాత్రం సగర్వంగా చెప్పుకుంటున్నారు అమరావతి అని. అందుకు తగ్గట్టుగానే అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే అమరావతిలో 70 ప్రభుత్వ రంగ సంస్థలు నిర్మితం అవుతున్నాయి. అందులో బ్యాంకులు సైతం ఉన్నాయి. మరో నాలుగు వరకు ప్రైవేటు యూనివర్సిటీలు, ఆస్పత్రుల నిర్మాణం జరుగుతోంది. అయితే అమరావతి ఔన్నత్యాన్ని గుర్తించిన బాలీవుడ్ సంస్థలు అమరావతిలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. భవిష్యత్తులో దక్షిణాది రాష్ట్రాల్లో అమరావతి అద్భుత నగరంగా మారుతుందని అంచనా వేస్తున్నారు బాలీవుడ్ ప్రముఖులు. అందుకే సంజయ్ దత్ లాంటివారు అమరావతికి వచ్చి.. ప్రభుత్వంతో చర్చలు జరిపి తన ఆసక్తిని బయటపెట్టారు. దీనిపై చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ సైతం సానుకూలత చూపారు. అయితే ఆయన ఒక్కరే కాదు బాలీవుడ్ ప్రముఖ సంస్థలు అమరావతిలో తమకు భూములు కేటాయించాలని కోరుతూ దరఖాస్తులు చేసుకుంటున్నాయి. అయితే వాటికి భూముల కేటాయింపుకు సంబంధించి సానుకూల నిర్ణయాలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అమరావతి ఔన్నత్యాన్ని బాలీవుడ్ గుర్తించింది కానీ.. టాలీవుడ్ మాత్రం గుర్తించడం లేదు. అసలు ఏపీనే టాలీవుడ్ లెక్కచేయడం లేదు. ఏపీ పాలకుల విషయంలో కూడా అలానే ఉంది చిత్ర పరిశ్రమ పరిస్థితి. ఏపీ సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలుమార్లు సూచించారు. కానీ ఇంతవరకు తెలుగు చిత్ర ప్రముఖులు వచ్చి సీఎం చంద్రబాబును కలిసిన పరిస్థితి లేదు. కనీసం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ముందుకు రావడం లేదు తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మావిగన్ అంటూ పిచ్చి ప్రతిపాదన చేస్తోంది. దానిని పట్టించుకునే పరిస్థితి ఎవరికీ లేదు. పైగా ప్రజలు కూడా పెద్దగా ఆహ్వానించడం లేదు. అమరావతికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కూడా కల్పించింది.

దీనిని గుర్తించిన ఎక్కడో ఉన్న బాలీవుడ్ పరిశ్రమ అమరావతికి వచ్చేందుకు సిద్ధపడింది.

కానీ ఇక్కడ వ్యాపారం చేసుకుని లాభాలు ఆర్జిస్తున్న టాలీవుడ్ మాత్రం అమరావతి ముఖం చూడడం లేదు. ఇది ఎంత మాత్రం సహేతుకం కాదు. అమరావతి విషయంలో ఇప్పటికైనా తెలుగు చిత్ర పరిశ్రమ ఒక నిర్ణయానికి రావాలి.

తెలుగు చిత్ర పరిశ్రమ అంటే హైదరాబాద్ అనే మాట దాటి ఏపీ వైపు విస్తరించాల్సిన అవసరం మాత్రం ఉంది.

# పరుగులు పెడుతున్న పోలవరం పనులు

ఏలూరు, జూన్ 1, పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యంత ముఖ్యమైన, దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న బహుళార్ధక ప్రాజెక్టుగా గుర్తించబడుతోంది. దాదాపు ఎనిమిది దశాబ్దాలుగా ఈ ప్రాజెక్ట్ వివిధ దశల్లో కొనసాగుతూ వస్తోంది. ప్రతిపాదన స్థాయి నుంచి పూర్తిస్థాయి నిర్మాణం వరకు ఇంత భారీ సమయం తీసుకున్న ప్రాజెక్ట్ దేశంలో చాలా అరుదు. అయినప్పటికీ ఇది రాష్ట్ర అభివృద్ధికి జీవనాడిగా భావించబడుతోంది.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 2024 నుంచి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. 2027 జూలైలో జరిగే గోదావరి పుష్కరాల కంటే ముందే ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని వేగంగా పనులు కొనసాగిస్తోంది. ఈ లక్ష్యంతో వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.ప్రాజెక్ట్‌లో కీలకమైన భాగమైన ఎడమ కాలువ పనులు ప్రస్తుతం వేగంగా సాగుతున్నాయి. గోదావరి నది (జలాలను ఉత్తరాంధ్ర ప్రాంతానికి తరలించడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశాలలో ఒకటి. ముఖ్యంగా అనకాపల్లి , విశాఖపట్నం ( ప్రాంతాలకు నీటి సరఫరా అందించేందుకు ఈ కాలువ కీలక పాత్ర పోషించనుంది.ఎడమ కాలువలో నేషనల్ హైవేలు క్రాసింగ్ వద్ద బ్రిడ్జ్ నిర్మాణాలు, ఇతర ఇంజినీరింగ్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ పనులు దాదాపు ముగింపు దశకు చేరుకుంటున్నాయి. పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి.ప్రణాళిక ప్రకారం మరో కొన్ని నెలల్లో ఎడమ కాలువ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత గోదావరి జలాలను అనకాపల్లి వరకు తరలించే ప్రక్రియను ప్రారంభించేందుకు సిద్ధం అవుతున్నారు. ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కాలువను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఈ పనుల్లో ఆలస్యం జరగకుండా ఉండేందుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పనుల్లో నిర్లక్ష్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని కూడా సూచించారు.ఇక మరో ముఖ్యమైన ప్రాజెక్ట్ వెలిగొండ ప్రాజెక్ట్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. టన్నెల్-2లో 5.2 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేయడం ఒక కీలక మైలురాయిగా భావించబడుతోంది. హెడ్ రెగ్యులేటర్లు, రిటైనింగ్ వాల్ వంటి నిర్మాణాలు కూడా పూర్తి అయినట్లు సమాచారం.అప్రోచ్ ఛానెల్‌లో ఉన్న మట్టిని తొలగించడం, టన్నెల్-1 పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. జూన్ చివరి నాటికి అవసరమైన ప్రధాన పనులు పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ పనుల ద్వారా రాష్ట్రంలో నీటి వనరుల నిర్వహణ మరింత బలపడనుంది.

# చిరంజీవితో చేయాలని ఉంది



హైదరాబాద్, జూన్ 1, రాజకీయంగా మాజీమంత్రి రోజా దూకుడు స్వభావంతో ఉంటారు. రాజకీయ ప్రత్యర్థులను విపరీతంగా ద్వేషిస్తుంటారు. ముఖ్యంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఆమె వాడే భాష, పదప్రయోగం తీవ్రంగా ఉంటుంది. ఇటీవల మెగా ఫ్యామిలీ పై కూడా ఆమె తరచూ వ్యాఖ్యానాలు చేస్తుంటారు. వారికి మద్దతుగా నిలిచే బుల్లితెర నటులపై కూడా నోరు పారేసుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే రాజకీయంగా విభేదించే రోజా సినిమాల పరంగా మాత్రం మెగా ఫ్యామిలీ వైపు మొగ్గు చూపుతుండడం విశేషం. మెగా ఫ్యామిలీతోనే తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తే బాగుంటుందన్న అభిప్రాయం ఆమె నోటి నుంచి వస్తోంది. చిరంజీవి అవకాశం ఇస్తే సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తానని ఆమె చెప్పుకు రావడం విశేషం.ప్రముఖ జర్నలిస్టు జాఫర్ హోస్ట్ గా వ్యవహరిస్తున్న బుల్లితెర కార్యక్రమానికి వచ్చారు మాజీ మంత్రి రోజా. ఆయన పలు ప్రశ్నలు వేశారు. సినిమా రంగంలో ఉన్న ఆ నలుగురు అగ్ర కథానాయకులు ఎవరితో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తారని ప్రశ్నించారు. మారు మాట చెప్పకుండా మెగాస్టార్ చిరంజీవి అంటూ తేల్చి చెప్పారు రోజా. ఆయనతో అయితే డాన్స్ పోటీపడి చేయవచ్చని చెప్పుకొచ్చారు. బాలకృష్ణ అంటే వ్యక్తిగతంగా ఇష్టం కానీ.. చిరంజీవితో నటించడం అంటేనే తనకు ఆసక్తి అని నిర్మొహమాటంగా చెప్పేశారు. నాగార్జునకు తాను అభిమానిని.. ఆయనతో నటించిన అని చెప్పారు. వెంకటేష్ తో ఒకే ఒక్క సినిమా మాత్రమే చేశానని.. ఆయన విషయంలో సైతం ఆప్షన్ లేదని తేల్చి చెప్పారు రోజా.వాస్తవానికి మెగాస్టార్ చిరంజీవితో రోజాకు మంచి అనుబంధమే ఉండేది. ఆయనతో కలిసి పలు హిట్ చిత్రాల్లో నటించారు. మంత్రిగా ఎంపికైన తర్వాత చిరంజీవి ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.. మరో మెగా బ్రదర్ నాగబాబుతో సుదీర్ఘకాలం ఈటీవీ జబర్దస్త్ కార్యక్రమంలో జడ్జిగా కొనసాగారు. అయితే పవన్ కళ్యాణ్ పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ పెట్టుకుంటూ వస్తున్నారు. మధ్య మధ్యలో మెగా ఫ్యామిలీ పై సైతం అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ సినిమాల పరంగా చిరంజీవి ద్వారా రీఎంట్రీ ఇవ్వాలన్న ఆలోచనతో రోజా ఉన్నారు. మరి అందుకు చిరంజీవి అవకాశం ఇస్తారో లేదో చూడాలి

# భర్తే భార్యను కడతేర్చాడు



సంగారెడ్డి జిల్లాలో మహిళ హత్య కేసులో ట్విస్ట్ ఏర్పడింది. భర్తే హత్య చేసి.. గుర్తు తెలియని వ్యక్తులు చంపారని నాటకం ఆడినట్లు పోలీసులు తేల్చివేసారు. తామిద్దరం మార్కెట్ కు వెళ్లి తిరిగి వస్తుండగా.. గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి, కత్తులతో దాడి చేసి, అతని ముందే భార్య మీనా దేవి గొంతు కోసి హత్య చేశారని పోలీసులకు భర్త అనిల్ కుమార్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో అతని మాటల్లో పొంతన లేకపోవడంతో.. పోలీసులు గట్టిగా ప్రశ్నించడంతో, తానే తన భార్య మీనాదేవిని గొంతు కోసి చంపానని ఒప్పుకున్నాడు. దంపతులు గత 20 ఏళ్లుగా వెంకటేశ్వర కాలనీలో ఉంటున్నారు. భార్య హత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# స్థానిక ఎన్నికలు.. ఖర్చు భరించేదెలా...

విజయవాడ జూన్ 1, స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన తాజా సూచనలు పార్టీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. రానున్న ఎన్నికల్లో ఎక్కడా ఏకగ్రీవాలకు అవకాశం ఇవ్వకుండా ప్రతి చోటా అభ్యర్థులను నిలబెట్టాలని ఆయన స్పష్టంగా ఆదేశించినట్లు సమాచారం. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పోటీ ఉండేలా చూడాలని, అభ్యర్థుల కొరత అనే కారణం వినిపించకూడదని ఆయన సూచించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అవసరమైతే బీసీ, ఎస్సీ వంటి వర్గాల నుంచి కొత్త కార్యకర్తలను ప్రోత్సహించి ఎన్నికల బరిలోకి దింపాలని కూడా ఆయన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. దీని ద్వారా స్థానిక స్థాయిలో పార్టీ బలం ఏ మేరకు ఉందో పరీక్షించుకోవాలన్న ఉద్దేశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.ఇక రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న వైఎస్ఆర్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన పోరాటం కొనసాగిస్తున్నప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అన్న సందిగ్ధంలో చాలా మంది కార్యకర్తలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, సర్పంచ్ వంటి పదవులకు పోటీ చేయాలంటే భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఒక సర్పంచ్ స్థానం కోసం కనీసం 20 లక్షల నుంచి 30 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని, గెలిచినా ప్రతిపక్షంలో ఉండటంతో అభివృద్ధి పనులపై ప్రభావం ఉండదన్న భావన కూడా ఉందని చెబుతున్నారు.ఇదే సమయంలో ఆర్థిక పరిస్థితులు కూడా కేడర్‌ను వెనక్కి లాగుతున్నాయని సమాచారం. చాలా మంది చిన్నస్థాయి నాయకులు, కార్యకర్తలు ఇంత భారీ ఖర్చును భరించలేమని భావిస్తున్నారని పార్టీ అంతర్గత చర్చల్లో వెలుగులోకి వస్తోంది. అయితే పార్టీ అధినాయకత్వం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి స్థానంలో పోటీ చేయాల్సిందే అని గట్టిగా సూచిస్తుండటంతో ఇంచార్జిలు సర్దుబాటు మార్గాలను వెతుకుతున్నారని అంటున్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న నాయకులు కొంత ఆర్థిక సహాయం అందిస్తారా అనే ఆశతో కొందరు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.రానున్న రెండు మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు వేగవంతం చేస్తోంది. అధికార కూటమి ప్రభుత్వం కూడా ఈ ఎన్నికలను తమ పరిపాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని చూపించే అవకాశంగా చూస్తోంది. అదే సమయంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి, ఎన్నికల్లో ఆధిక్యం సాధించేందుకు వ్యూహాలు రూపొందిస్తోంది. ఈ పరిస్థితుల్లో వైసీపీ కూడా పోటీకి పూర్తిగా సిద్ధమవుతూ ప్రతి గ్రామంలో పోరాటం కొనసాగించాలని భావిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో ఆర్థిక ఒత్తిళ్లు, అభ్యర్థుల ఎంపిక సమస్యలు పార్టీ వ్యూహానికి సవాల్‌గా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సత్యసాయి జిల్లా హైవే టెండర్లలో రిగ్గింగ్ కలకలం

అనంతపురం జూన్ 1,శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్వహణ టెండర్ల చుట్టూ అలుముకున్న అవినీతి నీడలు ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీకి చేరాయి. ఔఊ-42, ఔఊ-340 రహదారులతో పాటు పలు ఆర్‌ఓబీ ల నిర్వహణ కోసం కేటాయించిన రూ. 10.69 కోట్ల షార్ట్ టర్మ్ మెయింటెనెన్స్ టెండర్లలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అండదండలతో కొన్ని నిర్మాణ సంస్థలు కుమ్మక్కై, అర్హత గల కాంట్రాక్టర్లను ఉద్దేశపూర్వకంగా తప్పించడమే కాకుండా, ప్రభుత్వ ఖజానాను లూటీ చేసేందుకు పక్కా స్కెచ్ వేశాయన్నది ఈ వివాదంలోని ప్రధానాంశం. శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్వహణ ప్రక్రియ పారదర్శకతకు పాతర వేస్తూ సాగుతోందన్న విమర్శలు వస్తున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఈ పనుల కోసం టెండర్లు ఆహ్వానించిన తరుణంలో, క్షేత్రస్థాయిలో ఉన్న కొందరు ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక 'రింగ్'గా ఏర్పడ్డారు. తాము అనుకున్న సంస్థలకే ఈ టెండర్లు దక్కేలా, నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఈ ప్రక్రియలో పాల్గొన్న ఇతర సంస్థలను 'టెక్నికల్ గ్రౌండ్స్' పేరుతో అనర్హులుగా ప్రకటించి, పోటీ లేకుండా ఏకపక్షంగా టెండర్లను ముగించేందుకు యత్నించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ మొత్తం వ్యవహారంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ పాత్రపై తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్ట్ సంస్థలతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుని, టెండర్ అంచనాలను కృత్రిమంగా పెంచి చూపడం ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లేలా చేశారని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి రోడ్డు నిర్వహణకు అయ్యే ఖర్చు కంటే అంచనాలను రెట్టింపు చేసి చూపించడం వెనుక పెద్ద ఎత్తున కమిషన్ల పంపిణీ జరిగిందనే సమాచారం వెలుగులోకి వచ్చింది. కొంతమంది నిజాయితీ గల కాంట్రాక్టర్లు బిడ్డింగ్‌లో పాల్గొనకుండా అడ్డుకోవడం ఈ రిగ్గింగ్‌లో కీలక ఘట్టమని తెలుస్తోంది. కేవలం కాగితాల మీద మాత్రమే పనులు చూపించి, క్షేత్రస్థాయిలో అరకొర పనులతో బిల్లులు డ్రా చేసేలా ఈ టెండర్ల రూపకల్పన జరిగిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రోడ్ల నిర్వహణ పేరుతో అత్యవసరంగా నిధులు మంజూరు చేయించుకుని, ఆ తర్వాత నాణ్యత లేని పనులతో సరిపెట్టేందుకు ఈ నెట్‌వర్క్ సిద్ధమైంది. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల నుంచి టెక్నికల్ టీమ్ వరకు అందరూ ఏకమై ఈ అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆందోళన నిరుద్యోగ కాంట్రాక్టర్లలో వ్యక్తమవుతోంది. ఇది ప్రజాధనాన్ని నిలువునా దోచుకోవడమేనని స్థానిక నేతలు మండిపడుతున్నారు. ఈ అక్రమాలపై ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ కి , ఆ శాఖ కార్యదర్శికి బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధ్ రెడ్డి ఫిర్యాదు చేశారు. అత్యంత విలువైన ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా ఉండాలంటే, కేంద్ర విజిలెన్స్ కమిషన్ రంగంలోకి దిగి లోతైన విచారణ జరపాలని డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. టెండర్ల బిడ్డింగ్ ఓపెన్ చేయడానికి ముందే ఈ ప్రక్రియను నిలిపివేసి, ప్రతి అంచనాను మళ్లీ వెరిఫై చేయించాలని బాధితులు కోరుతున్నారు.

అవినీతి అధికారుల బండారం బయటపడాలంటే టెక్నికల్ ఆడిట్ ఒక్కటే మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.ప్రస్తుతం ఈ ఫైల్ ఢిల్లీలోని ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది. ఒకవేళ విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలితే, సంబంధిత అధికారులపై వేటు పడటంతో పాటు టెండర్లను రద్దు చేసే అవకాశం ఉంది. జాతీయ రహదారుల నాణ్యతతో రాజీపడి, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ సాగుతున్న ఈ రిగ్గింగ్ మాఫియాపై కేంద్రం ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

ఈ వ్యవహారం శ్రీ సత్యసాయి జిల్లాలో రియల్ ఎస్టేట్, కాంట్రాక్టు రంగాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది.

# పంట విరామానికి రెడీ అవుతున్న అక్వా రంగం

భీమవరం, జూన్ 1,ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే కీలకమైన ఆక్వా రంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. సిండికేట్‌ల దెబ్బకు కుదేలవుతున్న ఆక్వా రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పంట విరామం ప్రకటిస్తామని ఆక్వా రైతుల రాష్ట్ర సమన్వయ కమిటీ అల్టిమేటం జారీ చేసింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో రాష్ట్ర స్థాయి అత్యవసర సమావేశంలో రైతులు తమ ఆవేదనను, డిమాండ్లను వెల్లడించారు. డాలర్ల పంటగా పేరుగాంచిన ఆక్వా పరిశ్రమను సిండికేట్ వ్యవస్థలు పట్టి పీడిస్తున్నాయి. అమలాపురంలో జరిగిన ఆక్వా రైతు సంఘాల సమావేశంలో రైతులు ముక్తకంఠంతో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఎగుమతిదారులు , మేత తయారీదారులు, హేచరీల యజమానులు ఒక సిండికేట్‌గా ఏర్పడి ధరలను శాసిస్తున్నారని, దీనివల్ల సామాన్య రైతు నిలువునా మునిగిపోతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించకపోతే, ఆక్వా సాగును నిలిపివేయడం మినహా తమకు మరో మార్గం లేదని స్పష్టం చేశారు.ఆక్వా సాగులో విత్తనం దశ నుంచే మోసం మొదలవుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. కొన్ని హేచరీలు నాణ్యత లేని సీడ్‌ను పంపిణీ చేయడం వల్ల పంట ఆరంభంలోనే దెబ్బతింటోందని వారు పేర్కొన్నారు. దీనికి తోడు, మేత ధరలు అమాంతం పెంచి రైతుల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల మేత ధరల పెరుగుదలపై రైతులు నిరసన తెలపడంతో, దానికి ప్రతీకారంగా ఎగుమతిదారులు రొయ్యల కొనుగోలు ధరలను కిలోకు రూ. 50 వరకు తగ్గించేశారని, దీనివల్ల టన్నుకు రూ. 50 వేల చొప్పున రైతులు భారీగా నష్టపోతున్నారని గణాంకాలతో వివరించారు.విద్యుత్ సబ్సిడీ విషయంలో కూడా ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని రైతులు ధ్వజమెత్తారు. ఆక్వా జోన్, నాన్-ఆక్వా జోన్ అనే తేడాలు లేకుండా సాగు చేసే ప్రతి రైతుకు సబ్సిడీ విద్యుత్తును అందించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో నిలిపివేసిన నాన్-ఆక్వా జోన్ పరిధిలోని 12 వేల విద్యుత్ కనెక్షన్లకు సబ్సిడీని తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పరిమితులు ఆక్వా సాగును మరింత భారంగా మారుస్తున్నాయని, ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో మన రొయ్యల పోటీతత్వాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఆక్వా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ఆక్వా రైతు సమన్వయ కమిటీ ని ఈ సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా గొట్టిముక్కల గాంధీ భగవాన్ రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఆక్వా ప్రతినిధులు ఈ కమిటీ ద్వారా ప్రభుత్వానికి ఒక సమగ్ర నివేదికను సమర్పించనున్నారు. ఇచ్చిన గడువులోగా సమస్యలు పరిష్కారం కాకపోతే, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆక్వా సాగును నిలిపివేసి నిరసన తెలుపుతామని వారు తేల్చిచెప్పారు. భీమవరం, కోనసీమ, కైకలూరు, ప్రకాశం, ఏలూరు వంటి ప్రధాన ఆక్వా సాగు జిల్లాల నుంచి భారీగా రైతు నాయకులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంపై తాము ఎన్నో ఆశలు పెట్టుకున్నామని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమాత్రం మారలేదని వారు విమర్శించారు. ఎగుమతిదారుల ఆగడాలను కట్టడి చేయకపోతే, రాబోయే రోజుల్లో ఏపీ ఆక్వా రంగం కుప్పకూలడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.

# బాలరాజుకు పవన్ మాస్ వార్నింగ్

ఏలూరు, జూన్ 1 పోలవరం రాజకీయాల్లో ఒక్కసారిగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో.. ఈ మధ్య జనసేనాని పవన్ వన్ టు వన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మాములుగా రివ్యూలు అంటే నియోజకవర్గాల అభివృద్ధిపై జరుగుతాయ్. ఐతే వివాదాలపై ఎమ్మెల్యేకు క్లాస్ తీసుకున్న పవన్.. వాటిని సెట్‌రైట్ చేసుకునేందుకు నాలుగు వారాల డెడ్‌లైన్ ఇచ్చారు. ఇదే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. నాలుగు వారాల్లో బాలరాజు అంతా క్లియర్ చేసుకుంటారా.. ఒకవేళ చేసుకోకపోతే పరిస్థితి ఏంటి.. అసలు ఆయనకు ఎందుకు పవన్ డెడ్‌లైన్ విధించారు.. ఆయన చుట్టూ ఉన్న వివాదాలు ఏంటి అని ఏపీ రాజకీయాల్లో డిస్కషన్ కనిపిస్తోంది.పంచాయితీల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం 147 కోట్ల నిధులు కేటాయించగా.. క్షేత్రస్థాయిలో పనులు నత్తనడకన సాగుతున్నాయని తెలుస్తోంది. దీనిపై పవన్ నిలదీసినట్లు తెలుస్తోంది. నిధుల కేటాయింపు, టెండర్ల వెనక తప్పులు జరిగాయని విపక్షాలతో పాటు సొంత పార్టీలోనే ఆరోపణలు వినిపించడం పవన్‌కు కోపం తెప్పించింది. దీంతో నాలుగు వారాల్లో పనులు స్పీడప్ కావాలని.. ఆరోపణలకు చెక్ పెట్టాలని.. నాలుగు వారాల డెడ్‌లైన్ పెట్టి ఎమ్మెల్యేకు పవన్ అల్టిమేటం జారీ చేశారని టాక్.చిర్రి బాలరాజుకు కేవలం ఆర్థిక, రాజకీయ చిక్కులే కాదు.. కుటుంబం నుంచి అంతకు మించిన తలపోటు ఉందనే చర్చ నడుస్తోంది. ఆయనపై వస్తున్న వ్యక్తిగత ఆరోపణలు..జనసేన ప్రతిష్టను మసకబారుస్తున్నాయని.. సొంత పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. పవన్ కల్యాణ్‌తో భేటీలో ఫ్యామిలీ మేటర్ చుట్టూ కూడా గట్టిగానే చర్చకు జరిగిందని తెలుస్తోంది. వ్యక్తిగత వ్యవహారాలు, కుటుంబ వివాదాలతో.. పార్టీ ఇమేజ్ దెబ్బతినకూడదని.. ఆ గొడవలను 4 వారాల్లోగా పూర్తిగా చక్కదిద్దుకోవాలని పవన్ వార్నింగ్ ఇచ్చారట.ఇక అటు ఎమ్మెల్యే బాలరాజును టార్గెట్ చేస్తూ అధిష్టానానికి రోజుకో ఫిర్యాదు వెళ్తోందని తెలుస్తోంది. గత ఎన్నికల్లో తన గెలుపులో కీలక పాత్ర పోషించిన సీనియర్లు, ద్వితీయ శ్రేణి నాయకులను.. బాలరాజు పక్కన పెట్టేశారట. దీంతో అసంతృప్తితో రగిలిపోతున్న నేతలు.. ఎమ్మెల్యే వైఫల్యాలను, ఆరోపణలను ఎప్పటికప్పుడు సాక్ష్యాలతో సహా పార్టీ హెడ్ ఆఫీస్‌కు చేరవేస్తున్నారట. దీంతో పవన్ ఘాటుగా రియాక్ట్ అయ్యారని తెలుస్తోంది. వైఫల్యాలు, వ్యక్తిగత వ్యవహారాలే కాదు..కేడర్‌ను కూడా కలుపుకుపోవాలని వార్నింగ్ ఇస్తూ.. పవన్ నాలుగు వారాల డెడ్‌లైన్ విధించారట.త్వరలో ఏపీలో స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయ్. పోలవరం నియోజకవర్గం ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేయాలని కూటమి పార్టీలు టార్గెట్ పెట్టుకున్నాయ్. దీంతో పార్టీకి తన మార్క్ రిపేర్లు చేస్తున్నారు పవన్. కేడర్‌ను కూల్ చేయడంతో పాటు.. క్షేత్రస్థాయిలో ఏ చిన్న పొరపాటు కూడా కనిపించకూడదు అనుకునేలా.. బాలరాజుకు పవన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లు వాదనలు వినిపిస్తున్నాయ్. సేనాని ఇచ్చిన 4వారాల డెడ్‌లైన్‌లోగా.. ఫ్యామిలీ సమస్యలను సెటిల్ చేసుకుని, అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పరుగులు పెట్టించి.. కేడర్‌ను యాక్టివేట్ చేయాల్సిన బాధ్యత బాలరాజుదే! ఇదే ఇప్పుడు ఆయనకు అతిపెద్ద సవాల్‌గా మారే చాన్స్ ఉంది. మరి బాలరాజు ఏం చేస్తారు.. ఆయన ఎలాంటి అడుగులు వేస్తారు.. ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు.. 4 వారాల్లో అంతా సెట్‌రైట్ చేసుకొని తనను తాను ప్రూవ్ చేసుకుంటారా అనే చర్చ.. పోలవరంలో హాట్‌టాపిక్‌గా మారింది.

# అందుబాటులోకి రానున్న పాలిమర్ నోట్లు

ముంబై, జూన్ 1, (న్యూస్ పల్స్) భారతీయ రిజర్వ్ బ్యాంక్ దేశంలో కరెన్సీ నిర్వహణ ఖర్చును తగ్గించేందుకు , నోట్ల మన్నికను పెంచేందుకు విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టబోతోంది. త్వరలోనే సాధారణ కాగితపు నోట్ల స్థానంలో ప్లాస్టిక్ నోట్లను ప్రయోగాత్మక ప్రాతిపదికన ప్రవేశపెట్టాలని కేంద్ర బ్యాంకు యోచిస్తోంది. భారతదేశంలో కరెన్సీ నోట్ల ముద్రణ ఖర్చు ఏటా భారంగా మారుతోంది. ఖీఃఎ వార్షిక నివేదిక ప్రకారం, నోట్ల ముద్రణ వ్యయం గత ఆర్థిక సంవత్సరంలో రూ. 5,101.4 కోట్ల నుండి రూ. 6,372.8 కోట్లకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం చిరిగిపోయిన లేదా పాడైపోయిన నోట్లను ఉపసంహరించుకుని వాటి స్థానంలో కొత్తవి ముద్రించాల్సి రావడమే. కేవలం ఒక్క ఏడాదిలోనే సుమారు 23.8 బిలియన్ల పాత నోట్లను మార్కెట్ నుండి వెనక్కి తీసుకున్నారు. ఇందులో రూ. 500. రూ. 100 నోట్లే అధికంగా ఉన్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా పాలిమర్ నోట్లను పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రవేశపెట్టాలని ఆర్‌బీఐ భావిస్తోంది.పాలిమర్ నోట్లు అంటే సింథటిక్ ప్లాస్టిక్ మిశ్రమంతో తయారయ్యే కరెన్సీ. ఇవి సాధారణ కాగితపు నోట్ల కంటే సుమారు 2.5 రెట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. కాగితపు నోట్లు త్వరగా చిరిగిపోవడం, తడిసిపోవడం లేదా మురికి కావడం వంటి సమస్యలు ఉంటాయి. కానీ, ప్లాస్టిక్ నోట్లు నీటికి తడిసినా ఏమీ కావు, వీటిని అంత సులభంగా చించివేయలేము. మన్నిక ఎక్కువగా ఉండటం వల్ల వీటిని పదేపదే ముద్రించాల్సిన అవసరం ఉండదు, ఫలితంగా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ముద్రణ ఖర్చు ఆదా అవుతుంది.ప్లాస్టిక్ నోట్లను నకిలీ చేయడం అంత సులభం కాదు. వీటిలో అత్యాధునిక భద్రతా ఫీచర్లు ఉంటాయి. పారదర్శకమైన ప్లాస్టిక్ విండోస్, లోహపు పొరలు అతినీలలోహిత కాంతికి స్పందించే రసాయన గుర్తులు వంటివి ఉండటం వల్ల దొంగ నోట్ల బెడదనుసమర్థవంతంగా అరికట్టవచ్చు. ఇప్పటికే ఆస్ట్రేలియా, కెనడా, వియత్నాం, న్యూజిలాండ్ సహా దాదాపు 45కు పైగా దేశాలు ఈ టెక్నాలజీని విజయవంతంగా వాడుతున్నాయి. సాధారణ కాగితపు నోట్లు పాడైపోతే వాటిని ముక్కలు చేసి భూమిలో పూడ్చివేస్తారు . కానీ, ప్లాస్టిక్ నోట్లు వినియోగానికి పనికిరాని స్థితికి చేరినప్పుడు, వాటిని రీసైకిల్ చేసే అవకాశం ఉంటుంది. వీటిని చిన్న చిన్న బిళ్లలుగా మార్చి, గార్డెన్ ఫర్నిచర్ వంటి ఇతర ప్లాస్టిక్ వస్తువుల తయారీలో ఉపయోగిస్తారు. అంటే, ఇవి ఆర్థికంగానే కాకుండా పర్యావరణపరంగా కూడా ఎంతో ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు.భారతదేశం వంటి భారీ జనాభా ఉన్న దేశంలో నోట్ల చలామణి చాలా వేగంగా జరుగుతుంటుంది. చేతులు మారే కొద్దీ నోట్లు త్వరగా పాడైపోతుంటాయి. ఆర్‌బీఐ ప్రవేశపెట్టనున్న ప్లాస్టిక్ నోట్లు కరెన్సీ నిర్వహణలో పెద్ద మార్పు తీసుకురానున్నాయి. త్వరలోనే ఈ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం కానుందని సమాచారం. ఇదే జరిగితే, మన పర్సుల్లో ఉండే కరెన్సీ నోట్లు ఇకపై చిరగవు, తడవవు.. మరింత కాలం సురక్షితంగా ఉంటాయి!

# ఎన్టీఆర్ నామం.. రేవంత్ వ్యూహం

హైదరాబాద్, జూన్ 1, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ఎత్తుగడలు ఎప్పుడూ ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా ఉంటాయి. తాజాగా అమీర్‌పేట మైత్రివనం వద్ద ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఉదంతం కేవలం ఒక విగ్రహావిష్కరణగా కాకుండా, రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల కోసం ఆయన వేసిన భారీ రాజకీయ స్కెచ్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉండి, గతంలో ఎన్టీఆర్ తో ఉన్న ఉన్న కాంగ్రెస్ వైరం చరిత్రను పక్కన పెట్టి రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ జపం చేయడం వెనుక బలమైన రాజకీయ కారణం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆంధ్ర ప్రాంతం నుంచి వలస వచ్చిన వారు, స్థానికంగా ఉన్న తెలుగుదేశం సానుభూతిపరులు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణలో టీడీపీ క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉండటంతో, ఆ పార్టీ కోర్ ఓట్ బ్యాంక్ అనాథగా మారింది. ఈ శూన్యాన్ని భర్తీ చేసి, ఆ ఓట్లను కాంగ్రెస్ ఖాతాలోకి మళ్లించడమే రేవంత్ అసలు లక్ష్యం.సాధారణంగా తెలుగుదేశం సానుభూతిపరులు మొదటి నుంచీ కాంగ్రెస్ వ్యతిరేక భావజాలంతో పెరిగిన వారు. ఎన్టీఆర్ పెట్టిన కాంగ్రెస్ వ్యతిరేక పునాదులే వారి రాజకీయ సిద్ధాంతం. మరి అలాంటి వారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలంటే, ఆ పార్టీలో తమకు నచ్చిన వ్యక్తి ఉండాలి. రేవంత్ రెడ్డి సరిగ్గా ఆ పల్స్‌ను పట్టుకున్నారు. తాను కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ, తన రాజకీయ మూలాలు ఎన్టీఆర్ సిద్ధాంతాల్లోనే ఉన్నాయని, ఇప్పటికీ చంద్రబాబు పట్ల తనకు గౌరవం ఉందని పరోక్షంగా సంకేతాలిస్తున్నారు. చంద్రబాబును ఆయన ఎప్పుడూ వ్యక్తిగతంగా విమర్శించకపోవడం వెనుక ఉన్న అసలు కారణం ఇదే.తెలంగాణలో టీడీపీ క్యాడర్ ఇప్పటికీ రేవంత్ రెడ్డిని మనవాడే అని భావిస్తుంది. ఇప్పుడు మైత్రివనం వంటి అత్యంత రద్దీ ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా, అటు సెటిలర్లను, ఇటు టీడీపీ అభిమానులను రేవంత్ తన వైపు తిప్పుకున్నారు. మా పార్టీ నాయకుడు కాకపోయినా, మా దైవానికి గౌరవం ఇచ్చారు అనే భావనను టీడీపీ శ్రేణుల్లో కలిగించడంలో రేవంత్ నూటికి నూరు శాతం విజయం సాధించారు. ఎన్టీఆర్‌ను తెలుగు జాతి గర్వకారణం గా కీర్తిస్తూ, ఇటు తెలంగాణ వాదులను ఇబ్బంది పెట్టకుండానే అటు సెటిలర్ల మనసు గెలుచుకుంటున్నారు. దీనివల్ల గ్రేటర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వాడే సెంటిమెంట్ కార్డు ఇకపై పనిచేయదు. పైగా, ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ ఎక్కడ అని రేవంత్ ప్రశ్నించడం ద్వారా బీఆర్ఎస్ అధినేతను డిఫెన్స్‌లో పడేశారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు రేవంత్ రెడ్డికి అగ్నిపరీక్ష లాంటివి. నగరంలో కాంగ్రెస్ బలపడాలంటే టీడీపీ సానుభూతిపరుల మద్దతు అనివార్యం. అందుకే, ఆయన వ్యూహాత్మకంగా తన ప్రసంగాల్లో ఇందిరా గాంధీతో పాటు ఎన్టీఆర్ పేరును కూడా సమానంగా వాడుతున్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే.. ఈనాటి ఇందిరమ్మ ఇళ్లు అని చెప్పడం ద్వారా రెండు పార్టీల సిద్ధాంతాలను ఒకే తాటిపైకి తెచ్చారు.

ఇది రాజకీయంగా రేవంత్ రెడ్డికి అడ్వాంటేజ్ ఇచ్చే అంశం. రాజకీయాల్లో ఏదీ యాదృచ్ఛికం కాదు. రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం వెనుక ఉన్నది కేవలం అభిమానం మాత్రమే కాదు, పక్కాగా లెక్కగట్టిన పొలిటికల్ అరిథ్మెటిక్ . టీడీపీ ఓట్లను కాంగ్రెస్ వైపు తిప్పుకుంటే, గ్రేటర్ హైదరాబాద్‌లో తిరుగులేని శక్తిగా ఎదగవచ్చని ఆయన భావిస్తున్నారు. మరి రేవంత్ వేసిన ఈ విగ్రహ రాజకీయం ఓట్ల రూపంలో ఎంతవరకు మారుతుందో రాబోయే ఎన్నికలు తేల్చనున్నాయి

# క్రికెట్ మ్యాచ్ చూస్తూ బావిలోకి?.

జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి వద్ద ఘోర ప్రమాదం జరిగింది. నివేష్, అశ్విన్, అరుణ్ అనే ముగ్గురు యువకులు థార్ వాహనంలో మొబైల్లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ చూస్తూ ప్రయాణించారు. ఈ క్రమంలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. డ్రైవింగ్ చేస్తున్న జగిత్యాలకు చెందిన అరుణ్ బావిలో మునిగి మృతి చెందగా.. నివేష్, అశ్విన్ సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది రెండు గంటలు శ్రమించి అరుణ్ మృతదేహాన్ని, కారును బయటకు తీశారు.

## సకాలంలో ఆస్పత్రికి చేర్చినా అందని వైద్యం ప్రభుత్వ ఆస్పత్రి నిర్లక్ష్యం కారణంగా యువతి మృతి

కోనసీమ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో దుర్ఘటన జరిగింది. కొత్తపేట మండలం అవిడికి చెందిన అడపా విజయం దుర్గాభవాని ఇంట్లో చిన్న గొడవతో ఫినాయిల్ తాగగా వెంటనే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించార. . ఆసుపత్రిలో భవాని మృతి చెందింది. వైద్యులు కనీస వైద్యం అందించక పోవడం వల్లనే భవాని మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు.

# గ్రీన్ కార్డులు...అమెరికా యూ టర్న్...

ముంబై, జూన్ 1, (న్యూస్ పల్స్) ఇటీవల అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) గ్రీన్ కార్డు దరఖాస్తులకు సంబంధించిన మార్గదర్శకాల్లో మార్పులపై చేసిన ప్రకటన గందరగోళానికి దారితీసింది. అమెరికాలో ఉంటూ శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకునే వలసదారులు.. ఇకపై తమ స్వదేశానికి వెళ్లి ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంటుందని తెలిపింది. దరఖాస్తులను కేసు వారీగా అధికారులు పరిశీలించి, ప్రత్యేక మినహాయింపునకు అర్హులా? కాదా? అని అంచనా వేయాలని స్పష్టం చేసింది. దీంతో వలసదారుల్లో ఆందోళన వ్యక్తం కాగా.. యూటర్న్ తీసుకుంది.అమెరికాలో వలసదారులకు శాశ్వత నివాసం హోదా కల్పించే గ్రీన్ కార్డు నిబంధనల విషయంలో డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం వెనక్కి తగ్గింది. గ్రీన్ కార్డు దరఖాస్తు ప్రక్రియను వలసదారులు తమ స్వదేశంలో చేసుకోవాల్సి ఉంటుందని ఇటీవల అమెరికా చేసిన ప్రకటన గందరగోళానికి దారితీసిన విషయం తెలిసిందే. అయితే, పాత విధానం ప్రకారం అమెరికాను విడిచి వెళ్లాల్సిన అవసరం లేదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ ప్రకటించినట్టు అంతర్జాతీయ మీడియా కథనాలను వెలువరించింది.ఇదేమీ విస్తృతస్థాయి విధాన మార్పులు కాదని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం వివరణ ఇచ్చింది. గ్రీన్‌కార్డు దరఖాస్తుదారుడు అమెరికాలో ఉండి పూర్తిచేయాలా? స్వదేశానికి వెళ్లాలా? అనేది ఇమిగ్రేషన్ అధికారి నిర్ణయిస్తారని పేర్కొంది. ఈ నిబంధన చాలాకాలం నుంచి అమల్లో ఉందని తెలిపింది. మే 21న ఇచ్చిన మార్గదర్శకాల ఉద్దేశం ఇమిగ్రేషన్ అధికారులకు ఆ విచక్షణాధికారాన్ని గుర్తుచేయడం తప్పా కొత్తదేమీ కాదని డీహెచ్‌ఎస్ ప్రతినిధి పేర్కొన్నారు. గ్రీన్ కార్డు కోసం వలసదారుల దరఖాస్తుల పరిశీలన జరుగుతున్నప్పుడు కూడా వారు అమెరికాలో ఉండేందుకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. తాజా ప్రకటనతో అమెరికాలో శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకున్న భారతీయులకు భారీ ఊరట లభించినట్టయ్యింది. అమెరికాలో నివసిస్తున్న విదేశీయుల్లో చైనా (52 లక్షలు) తర్వాతి స్థానం భారతీయులదే.వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉండిపోవడం లేదా ఇమిగ్రేషన్‌కు సంబంధించిన ఇతర అంశాలను మాత్రం తాము పరిగణనలోకి తీసుకుంటామని సూచనప్రాయంగా తెలిపింది. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వివరణ ఇచ్చినప్పటికీ.. గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తుచేసిన వలసదారులు ఎటువంటి పరిస్థితుల్లో అమెరికాను విడిచి వెళ్లాల్సిన అవసరం ఉంటుందనేది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో వలసదారుల్లో పలు ప్రశ్నలు మిగిలేఉన్నాయి.గతవారం వెలువరించిన మార్గదర్శకాలపై ఆ శాఖలోని కొంతమంది అధికారులు కూడా వాటి పరిధిపై అనిశ్చితితో ఉన్నారని సమాచారం.

## సెల్ఫీ సరదా ప్రాణాలపై తెచ్చింది

పాడేరు స్కూటీపై సెల్ఫీ తీసుకుంటూ వేగంగా నడిపి ఆగి ఉన్న లారీని యువకులు ఢీకొట్టారు. ఘటనలో స్కూటీపై వెళ్తున్న ఒక మహిళ, ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో జరిగింది.

## తెలంగాణ బీజేపీలో పోస్టర్ వార్

మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ మీద నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈటెల ఏడుపే బీజేపీకి శాపం. ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పదవి రాలేదని ఏడుపు. సీఎం అభ్యర్థిగా ప్రకటించలేదని ఏడుపు. కేంద్ర మంత్రి పదవి రాలేదని ఏడుపు అని ఫ్లెక్సీలలో పేర్కొన్నారు.
రెండు చోట్ల ఎమ్మెల్యేగా ఈటల పోటీ చేసే అవకాశం ఇచ్చింది బీజేపీ. ఓడిపోయినా మల్కాజిగిరి ఎంపీ టికెట్ ఇచ్చింది బీజేపీ. మోదీ రి నాయకత్వంలో గెలిచాక కూడా "నా ఇమేజ్ తోనే గెలిచాను" అనడం ఏ రాజకీయ నైతికత. బీసీ నాయకులు ఎదుగుతుంటే అసహనం ఎందుకు ? ఇందూరు బిడ్డ ఎంపీ అరవింద్ కు వస్తున్న ఆదరణ చూసి కడుపుమంట ఎందుకు ? "నేనే బీసీ నాయకుడిని... నేనే ప్రత్యామ్నాయం" అనే భ్రమ నుంచి బయటకు రా ఈటెల! అంటే మేడ్చల్ లోని పలు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు

హైదరాబాద్ మెహదీపట్నం బస్ స్టాప్ సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణీకుల కోసం ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనక నుంచి వచ్చిన ఒక కారు అతివేగంగా బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ఇంజిన్ భాగం పూర్తిగా బస్సు క్రిందకు దూసుకుపోవడంతో కారు నుజ్జునుజ్జయింది. ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.

# చివరి దశకు కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్

వరంగల్, జూన్ 1, తెలంగాణలో మరో చారిత్రాత్మక రైల్వే ప్రాజెక్ట్ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. భారతీయ రైల్వేస్ చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ రోలింగ్ స్టాక్ తయారీ కేంద్రం నుండి.. రాబోయే ఐదేళ్లలో వందలాది సరికొత్త ఇంటర్‌సిటీ రైళ్లు పట్టాలెక్కబోతున్నాయి. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూలు ఉన్నతాధికారులతో కలిసి ఈ ప్రాజెక్ట్ పురోగతిని పర్యవేక్షించారు. ఇండియన్ రైల్వేస్‌లో కాజీపేట మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఒక బహుముఖ శ్రేణి ఫ్యాక్టరీగా అవతరించబోతోంది. ప్రారంభంలో భాగంగా.. ఈ ఫ్యాక్టరీ నుండి రాబోయే 5 సంవత్సరాలలో 200 అత్యాధునిక ఇంటర్‌సిటీ షటిల్ రైళ్లను తయారు చేయాలని కేంద్ర రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రైళ్లను దేశవ్యాప్తంగా ఉన్న వివిధ నగరాలు, పట్టణాల మధ్య తక్కువ దూర ప్రయాణాల కోసం మోహరించనున్నారు.ఈ సరికొత్త ఇంటర్‌సిటీ రైళ్లు దాదాపు 300 కిలోమీటర్ల పరిధిలో నడుస్తాయి. ఈ ప్రయాణంలో వీటికి ఎక్కువ స్టాపింగ్‌లు ఉంటాయి. దీనివల్ల పక్కపక్కనే ఉండే పట్టణాలు, నగరాల మధ్య నిత్యం ప్రయాణించే సామాన్యులకు ఇవి లో–కాస్ట్ 'షటిల్ సర్వీస్'లా ఉపయోగపడతాయి. పక్క ఊర్లకు వెళ్లి చదువుకునే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే రోజువారీ కూలీలు, వ్యాపారులు, వైద్య అవసరాల కోసం సిటీలకు వెళ్లే సామాన్య ప్రజలకు ఇది అత్యంత చౌకైన, సురక్షితమైన ప్రత్యామ్నాయంగా మారబోతోంది. ఈ రైళ్లు అందుబాటులోకి రావడం వల్ల ప్రస్తుతం రోడ్లపై బస్సులు, సొంత వాహనాల్లో ప్రయాణించే భారీ లోకల్ ట్రాఫిక్ అంతా రైల్వే వైపు మళ్లుతుందని అంచనా వేస్తున్నారు.
స్పీడ్ ? కోచ్ కాన్ఫిగరేషన్: ఈ ఇంటర్‌సిటీ రైళ్లు గంటకు 130 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దూసుకెళ్లేలా డిజైన్ చేస్తున్నారు. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయి.
జెర్క్ ఫ్రీ టెక్నాలజీ: రైలు ఆగినప్పుడు లేదా స్టార్ట్ అయినప్పుడు ఎలాంటి జర్క్ ఇవ్వకుండా ఉండేలా అత్యాధునిక జెర్క్ ఫ్రీ కుప్లర్లు, బోగీలను అమర్చుతున్నారు. దీనివల్ల ప్రయాణం ఎంతో స్మూత్‌గా సాగుతుంది.
సౌకర్యాలు: ప్రయాణికుల రక్షణ కోసం ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్ సిస్టమ్, మెరుగైన వెంటిలేషన్, ప్రతి కోచ్‌కి ఇరువైపులా రెండు టాయిలెట్లు ఉంటాయి.
పర్యావరణానికి మేలు.. కరెంట్ పుట్టించే రీజనరేటివ్ బ్రేకింగ్
ఈ రైళ్లలో ఉన్న మరో మైండ్ బ్లోయింగ్ ఫీచర్.. రీజనరేటివ్ బ్రేకింగ్ సిస్టమ్. ఈ టెక్నాలజీ వల్ల రైలుకు బ్రేకులు వేసిన ప్రతిసారీ.. అది ఒక ఎలక్ట్రిసిటీ జనరేటర్‌గా మారి విద్యార్థుత్ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. అలా తయారైన కరెంట్‌ను తిరిగి పవర్ గ్రిడ్‌కే సరఫరా చేస్తుంది. దీనివల్ల ఇవి అత్యంత విద్యుత్ సామర్థ్యం కలిగినవిగా, పర్యావరణహితమైనవిగా మారుతాయి. రోడ్డు రవాణా గాలితో పోలిస్తే కార్బన్ ఉద్గారాలు చాలా తక్కువగా ఉంటాయి

# జీడి మామిడి తోటల్లో తల్లి కూతుర్ల అనుమానాస్పద మృతి

ఏలూరు ఉంగుటూరు మండలం నల్లమడు సమీపంలోని జీడి మామిడి తోటల్లో తల్లి కూతుర్ల అనుమానాస్పద మృతి చెందారు.. అనంతపల్లి కొత్తపేటకు చెందిన తల్లి వద్దే వెంకటలక్ష్మి కూతురు వరలక్ష్మి లుగా గుర్తింపు వరలక్ష్మి ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తుంది. ఆమె దివ్యాంగురాలు కావడంతో తల్లి సాయంతో విధులు నిర్వహిస్తుంది తల్లి కుమార్తెలుద్దరూ ప్రైవేట్ ఫంక్షన్ కు హాజరయ్యేందుకు శుక్రవారం ఊరికి వెళ్లారు అప్పటినుండి వీరి జాడ కనబడడం లేదు. జీడి మామిడి తోటలో శవాలుగా కనిపించారు.. ఎక్కడైనా హత్య చేసి ఎక్కడ తీసుకు వచ్చారా,? ఇక్కడే హత్య చేశారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని పూర్తి వివరాలు సేకరిస్తున్నారు..మృతదేహాలు కొంత కుళ్ళిన స్థితిలో ఉన్నాయి.

# విజయాన్ని శాసించే సెటిలర్ల ఓటు

హైదరాబాద్, జూన్ 1, హైదరాబాద్ రాజకీయాలు మళ్లీ ఒక ఆసక్తికర మారాయి. రోడ్లు, డ్రైనేజీలు, ట్రాఫిక్, మూసీ ప్రక్షాళన, చెరువుల ఆక్రమణలు వంటి పట్టణ సమస్యలపై జరగాల్సిన చర్చ నెమ్మదిగా ఐడెంటిటీ పాలిటిక్స్ వైపు మళ్లుతోందా? ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు చూస్తే అలాంటి సంకేతాలే కనిపిస్తున్నాయి.అమీర్‌పేట చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు చుట్టూ సాగిన చర్చ, తెలంగాణ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వర్ – ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మధ్య జరిగిన మాటల యుద్ధం, సోషల్ మీడియాలో మళ్లీ తెరపైకి వచ్చిన తెలంగాణ–ఆంధ్ర భావోద్వేగాలు... ఇవన్నీ చూడటానికి విడివిడిగా కనిపించినా, ఉఊఓఅ ఎన్నికల కోనంలో చూస్తే ఒక పెద్ద రాజకీయ వ్యూహంలో భాగమే అని అనిపిస్తోంది. ఎన్నికలు ఇంకా అధికారికంగా ప్రకటించకపోయినా, రాజకీయ పార్టీలు ఇప్పటికే హైదరాబాద్ ఓటరు మనస్తత్వాన్ని అంచనా వేసే పనిలో పడ్డాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే పోరు ఉఊఓఅ ఎన్నికలే. రాష్ట్ర జనాభాలో కీలక భాగం హైదరాబాద్‌లో నివసిస్తోంది. రాష్ట్ర ఆదాయంలోనూ, రాజకీయ ప్రభావంలోనూ, మీడియా దృష్టిలోనూ హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం హైదరాబాద్‌ను గెలుచుకోవడం అంటే కేవలం కార్పొరేషన్‌ను గెలుచుకోవడం కాదు. అది ఓ పొలిటికల్ నరేటివ్ ను సృష్టించడం. అందుకే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మూడు పార్టీలూ ఉఊఓఅని ప్రతిష్ఠాత్మక పోరుగా చూస్తున్నాయి.తంలో టీడీపీ బలంగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్, తర్వాత బీఆర్ఎస్‌కు కోటగా మారింది. అదే జీహెచ్ఎంసీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వారికి అనుకూలంగా మారింది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే అందుకు నిదర్శనం. మరోవైపు బీజేపీ నగరంలో తన బలాన్ని క్రమంగా పెంచుకోవాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి అంశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటోందితెలంగాణ ఉద్యమ కాలంలో తరచుగా వినిపించిన "తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వం" వాదనకు ఎదురుగా "తెలుగు జాతిఉమ్మడి వారసత్వం" అనే వాదన మళ్లీ వినిపించింది. ఎన్టీఆర్ కేవలం ఆంధ్రప్రదేశ్ నాయకుడా? లేక మొత్తం తెలుగు జాతికి చెందిన నేతా? అనే చర్చలు కూడా జరిగాయి. తెలంగాణలో ఆంధ్ర పార్టీ నాయకుడి విగ్రహమెందుకని పాశం యాదగిరి లాంటి ఉద్యమకారులు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు తీవ్రచర్చకు దారి తీసింది. వాస్తవానికి ఎన్టీఆర్ ను తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్, బీఆరెస్ ఎవరూ బహిరంగంగా ఓన్నేసుకోలేని పరిస్థితి. రేవంత్ మాత్రం తన ఓపెన్ గా తీసుకున్న నిర్ణయం ఇక్కడి సెటిలర్ ఓటర్లకు నచ్చుతుంది. అదే సమయంలో వ్యతిరేకులనూ ఆకట్టుకునే ప్రయత్నాలు ఇతర పార్టీలు చేయొచ్చు. ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ మరియు పవన్ కళ్యాణ్ మధ్య జరిగిన వివాదం కూడా తెలంగాణ–ఆంధ్ర చర్చను మరోసారి తెరమీదకు తెచ్చింది. తెంలగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మందుల సామేలు.. అనిరుధ్ రెడ్డిలు చేసిన వ్యాఖ్యలు, జనసేన అభిమానులు ప్రెస్ క్లబ్ లో చేసిన ప్రకటనలు పరిస్థితిని కాస్త ఉద్రిక్తంగానే మార్చాయి. కొందరు దీనిని తెలంగాణ మేధావి వర్గం వర్సెస్ ఆంధ్ర రాజకీయ ప్రభావం కోణంలో చూడగా, మరికొందరు పత్రికా స్వేచ్ఛ వర్సెస్ ఫ్యాన్ ఫేర్ అనే కోణంలో విశ్లేషించారు. ఈ వివాదం కొన్ని రోజులుగా సోషల్ మీడియా అజెండాను పూర్తిగా ఆక్రమించింది. ముఖ్యంగా యువతలో, రాజకీయంగా చురుకుగా ఉండే వర్గాల్లో ఈ చర్చ బలంగా సాగుతోంది. తెలంగాణ ఆవిర్భావం తొలుత ఊహించినంత వైరం ఏమీ ఏర్పడలేదు పైగా ఏపీ పెట్టుబడిదారులు మాకు ముఖ్యం అనికేసీఆర్ స్వయంగా ప్రకచించారు కూడా . తర్వాత క్రమంగా అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాలు, పెట్టుబడులు వంటి అంశాలు ప్రధాన చర్చగా మారాయి. కానీ ఇటీవల కొన్ని పరిణామాలు చూస్తే మళ్లీ ప్రాంతీయ సెంటిమెంటు ప్రధానాంశం కాబోతోందా అనికూడా అనిపించకమానదు. సోషల్ మీడియాలో తెలంగాణ వాదులు, ఆంధ్ర వాదులు అంటూ ఓపెన్ కాలింగ్ మొదలైంది. దాంతో ఇది ఎన్నికల ముందు సహజ రాజకీయ ప్రక్రియేనా? లేక పార్టీల వ్యూహాత్మక ప్రచారంలో భాగమా? అనుమానం కలగక మానదు.హైదరాబాద్ రాజకీయాల్లో "సెట్లర్ ఓటు" అనే పదం కొత్తది కాదు. ముఖ్యంగా కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన లక్షలాది మంది ఓటర్లు నగర ఎన్నికల్లో ప్రభావం చూపే స్థాయిలో ఉన్నారు. ఈ వర్గం ఎటు మొగ్గుచూపితే అటే సీట్లు గెలుస్తారనేది గణాంకాలు చెప్తున్నాయి. ఐతే వీరు తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీవైపే మొగ్గుచూపుతారు అనే మరో విశ్లేషణ కూడా సాగుతోంది. 2009లో కాంగ్రేస్, 2018లో, 2023లో బీఆరెస్, ఇప్పుడు కాంగ్రెస్ వైపు హైదరాబాద్ ఓటరు మొగ్గుచూపడం ఆసక్తికర పరిణామం. అందుకే ఈ వర్గాన్ని ఆకర్షించగలిగితే నగరంలోని అనేక డివిజన్లలో రాజకీయ సమీకరణాలు మారిపోతాయి. అందుకే ప్రతి పార్టీ ఈ వర్గాన్ని దూరం చేసుకునే ధైర్యం చేయదు.మరోవైపు తెలంగాణ ఉద్యమం ద్వారా రాజకీయంగా చైతన్యం పొందిన వర్గాలు ఇప్పటికీ ఉన్నాయి. తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ సంస్కృతి, తెలంగాణ చరిత్ర వంటి అంశాలను ప్రాధాన్యంగా చూసే ఓటర్లు కూడా నగరంలో ఉన్నారు. సెట్లర్లు అంటే కేవలం ఏపీ నుంచి వచ్చి స్థిరపడిన వారు మాత్రమే కాదు.. తెలంగాణ జిల్లాలనుంచి వచ్చిన వాళ్ళకూ ఇక్కడ గణనీయ ఓట్లున్నాయి. అందువల్ల ఉఊఓఅ ఎన్నికల్లో కేవలం సెట్లర్ ఓటు మాత్రమే కాదు, తెలంగాణ గుర్తింపు ఓటు కూడా కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.అధికార పార్టీగా కాంగ్రెస్ నగర అభివృద్ధిని ప్రధాన అజెండాగా తీసుకెళ్లే అవకాశం ఉంది. అదే సమయంలో సెట్లర్ వర్గాలకు దూరం కాదనే సంకేతాలను కూడా పంపే ప్రయత్నం చేయవచ్చు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన బలం.. రేవంత్ కి ఉన్న తెలుగుదేశం నేపథ్యం, వ్యక్తిగత సంబంధాలు ఆ పార్టీకి బలం కానున్నాయి. బీజేపీ ఇప్పటికే నగరంలో బలమైన పట్టు సాధిస్తోంది.. హిందుత్వం, జాతీయతతో పాటు పవన్ కళ్యాణ్ చరిష్మా, తెలుగుదేశం పొత్తును అందుకు అనుకూలంగా వాడుకోబోతోంది. ప్రధాని ఇటీవలి హైదరాబాద్ పర్యటనలో చంద్రబాబు, పవన్ ల ఇంటికి వెళ్లడం, ప్రస్తుత తెలంగాణ – ఆంధ్ర సెంటిమెంటు ద్వారా బీఆరెస్ వ్యతిరేక వర్గాలను ఆకట్టుకునే వ్యూహంలో ఆపార్టీ వుండి.

బీఆర్ఎస్‌కు తెలంగాణ గుర్తింపు రాజకీయాలే సహజ బలం. తెలంగాణ ఉద్యమ వారసత్వాన్ని మళ్లీ ప్రజలకు గుర్తు చేస్తూ స్థానిక భావోద్వేగాలను తిరిగి చైతన్యపరిచే ప్రయత్నం చేసే అవకాశం ఉంది. అదే సమయంలో సెటిలర్లకు తాము వ్యతిరేకం కాదు అని చెప్పుకునే విషయంలో మాత్రం వారికి కత్తిమీద సాముగానే కనిపిస్తోంది. సెట్లర్ల ఓటు రేవంత్ – ఔఆం కూటమి మధ్య చీలితే ఏదైనా లాభం వస్తుందేమో అనే ఆశల్లో కూడా ఆ పార్టీ ఉంది. రాబోయే ఉఊఓఅ ఎన్నికల్లో అసలు నరేటివ్ దేనిపై అన్న స్పష్టత మాత్రం ఇంకా రాలేదు.. మూసీ ప్రక్షాళన పై అభ్యంతరాలు, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలు, వరదల నిర్వహణపై జరుగు తుందా? లేక తెలంగాణ అస్తిత్వం, ప్రాంతీయ భావోద్వేగాలపై జరుగుతుందా? అనేది తేలే కీలక దశలో మనమున్నాం. ఇప్పటివరకు జరిగిన పరిణామాలు చూస్తే రెండు అంశాలూ సమాంతరంగా నడుస్తున్నట్లు కనిపిస్తున్నాయి.ఉఊఓఅ ఎన్నికలు అధికారికంగా ఇంకా ప్రకటించకపోయినా ఔఖీ విగ్రహం వివాదంపవన్కళ్యాణ్–నాగేశ్వర్ ఎపిసోడ్, సోషల్ మీడియాలో మళ్లీ వినిపిస్తున్న తెలంగాణ–ఆంధ్ర వాదనలు... ఇవన్నీ ఎన్నికల అజెండాను ప్రభావితం చేసే అంశాలుగా మారే అవకాశం ఉంది.

## పండుగ వాతావరణంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం

## లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



కళ్యాణదుర్గం ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి సారిగా వృద్దులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందించిన ఘనత అన్న నందమూరి తారక రామరావు గారు మొదలుపెడితే నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 4000 రూపాయలకు పెంచి అందిస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. అందులోను మన కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 36504 పింఛన్లు ఉండగా 16.07 కోట్లు అందిస్తున్నామని, లక్ష్మంపల్లి పంచాయతీలో 535 పింఛన్లు ఉండగా 23.77 లక్షలు అందిస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు..శెట్టూరు మండలం యరబోరెపల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విచ్చేయగా గ్రామస్థులు, టీడీపీ నాయకులు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు..నేడు దేశంలోనే అత్యధికంగా పింఛన్లు అందిస్తున్నది మన రాష్ట్రమేనని రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పండుగ జరుగుతోందని అందులోను ముఖ్యమంత్రి సూచనలతో పింఛన్లు పంపిణీలో పాల్గొనడం నా అదృష్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు..

## కడప జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న నైట్ పెట్రోలింగ్



కడప జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరంగా కొనసాగుతోంది. నియంత్రణే లక్ష్యంగా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నారు. నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపోదించడం కోసం ప్రతీ రోజు నైట్ పెట్రోలింగ్ విధులు కొనసాగుతున్నాయి. లాక్డ్ హౌస్ ( తాళాలు వేసిన ఇళ్లు ) వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా నిఘా ఉంచారు. కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తత తో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు.

లాడ్జి రూమ్స్ లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ?? లాడ్జిలో ఉంటున్న వారి అధార్ కార్డు పరిశీలించి వివరాలు సేకరించారు. లాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ?? నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద/కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు. పాత నేరస్తులు, అనుమానితులు, చెడునడత కలిగిన వారి పై నిఘాను పెడుతున్నారు.

## దక్షిణ కోస్తా రైల్వే జోన్ అధికారికంగా ప్రారంభం కావడం చారిత్రాత్మక మైలురాయి సీఎం చంద్రబాబు

అమరావతి జూన్ 1 నుంచి విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ అధికారికంగా ప్రారంభం కావడం చారిత్రాత్మక మైలురాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. . దశాబ్దాల మన కల నెరవేరుతోంది. నూతన రైల్వే జోన్ ఉత్తరాంధ్ర రవాణా ముఖచిత్రాన్ని సమూలంగా మారుస్తుంది. కొత్త ఉపాధి అవకాశాలకు, పారిశ్రామిక వృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. మన రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్గా మార్చేందుకు ఇది ఒక కీలక మైలురాయి. ఏపీ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాని నరేంద్రమోడి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్ఇని వైభవ్ కు రాష్ట్ర ప్రజల తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో సిజేరియన్ల జోరు:

నిజామాబాద్, జూన్ 1, భారతదేశంలో సిజేరియన్ (సి–సెక్షన్) ప్రసవాల సంఖ్య ఏటా ఊహించని విధంగా పెరుగుతోంది. వైద్యపరంగా అత్యవసర పరిస్థితుల్లో తల్లీ, బిడ్డల ప్రాణాలను రక్షించడానికి చేసే ఈ శస్త్రచికిత్స.. ప్రస్తుతం దేశంలో ఒక సాధారణ ప్రక్రియగా మారిపోతోందని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే తాజా నివేదిక స్పష్టం చేస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం ఒక ప్రాంతంలో సి–సెక్షన్ ప్రసవాల రేటు 10 నుండి 15 శాతం లోపు మాత్రమే ఉండాలి. కానీ, భారతదేశంలో ఈ సంఖ్య సగటున 27.2 శాతానికి చేరుకుంది.ఈ నివేదిక ప్రకారం, దేశంలోనే అత్యధికంగా సి–సెక్షన్ ప్రసవాలు జరుగుతున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. తెలంగాణలో దాదాపు 62.2 శాతం ప్రసవాలు శస్త్రచికిత్సల ద్వారానే జరుగుతున్నాయి. అంటే రాష్ట్రంలో పుడుతున్న ప్రతి 10 మంది పిల్లలలో ఆరుగురు సి–సెక్షన్ ద్వారానే జన్మిస్తున్నారు. దీని తర్వాత పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ 52.2 శాతంతో దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. దీనికి విరుద్ధంగా నాగాలాండ్ వంటి ఈశాన్య రాష్ట్రాలలో అత్యల్పంగా 13.2 శాతం సి–సెక్షన్ రేటు నమోదైంది.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో భారీ దోపిడీ లేదా అవసరమా?

ప్రభుత్వ ఆసుపత్రులతో పోలిస్తే ప్రైవేట్ హెల్త్‌కేర్ సెంటర్లలో సి–సెక్షన్ల రేటు అత్యంత ఆందోళనకరంగా ఉంది. తెలంగాణలోని ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాలలో ఏకంగా 83.9 శాతం సిజేరియన్లే కావడం గమనార్హం. జాతీయస్థాయిలో ప్రైవేట్ ఆసుపత్రుల సగటు 54.1 శాతంగా ఉంది. అదే సమయంలో తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా సి–సెక్షన్ రేటు 48.1 శాతంగా నమోదైంది. ఇది జాతీయ ప్రభుత్వ ఆసుపత్రుల సగటు (16.9శాతం) కంటే మూడు రెట్లు ఎక్కువ.నొప్పి భరించలేకపోవడం, నిర్దిష్టమైన ముహూర్తాల కోసం ప్రసవాలు ప్లాన్ చేసుకోవడం, గర్భధారణ వయసు పెరగడం, ఆసుపత్రుల వాణిజ్య ధోరణులు సి–సెక్షన్లు పెరగడానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. అయితే, వైద్యపరమైన అవసరం లేకుండా సిజేరియన్లు చేసుకోవడం వల్ల తల్లులలో ఇన్ఫెక్షన్లు, అధిక రక్తస్రావం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, అలాగే శిశువులలో రోగనిరోధక శక్తి తగ్గే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనిపై జాతీయ స్థాయిలో కఠినమైన నిబంధనలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మళ్లీ తెలంగాణ సెంటిమెంట్

హైదరాబాద్ జూన్ 1, తెలంగాణలో మరోసారి పాత ప్రాంతీయ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించే ప్రయత్నాలు ముమ్మరమవుతున్నాయి దశాబ్దం క్రితం నాటి ఉద్యమ కాలపు భావోద్వేగాలను మళ్లీ రగిల్చి, రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడమే లక్ష్యంగా తెరవెనుక వ్యూహాలు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ప్రొఫెసర్ నాగేశ్వర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై చేసిన ఒక విశ్లేషణ, దానికి ఏపీ నేతల నుంచి వచ్చిన ప్రతిస్పందనల చుట్టూ ఇప్పుడు తెలంగాణలో పెద్ద రాజకీయ వివాదమే నడుస్తోంది. దీనిని తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంగా మలిచేందుకు ఒక వర్గం గట్టి ప్రయత్నాలు చేస్తోంది.ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను టార్గెట్ చేస్తూ సాగుతున్న ఈ పరిణామాలు.. రాబోయే స్థానిక సంస్థలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం పొలిటికల్ గ్రౌండ్ సిద్ధం చేసుకునే వ్యూహంలో భాగమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ రాజకీయాలపై విశ్లేషణలు చేయడం ఇదేం మొదటిసారి కాదు. అయితే ఈసారి ఆయన వ్యాఖ్యలపై ఏపీ నేతలు స్పందించిన తీరును సాకుగా చూపి, కొందరు నేతలు దీనిని తెలంగాణ సమాజంపై దాడిగా చిత్రీకరిస్తున్నారు. ఏపీ నేతలు తెలంగాణ మేధావులను, వ్యక్తులను గౌరవించడం లేదనే భావనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా పాత సెంటిమెంట్‌ను రగిల్చవచ్చని భావిస్తున్నారు.ఈ వివాదంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు నేరుగా మైకుల ముందుకు వచ్చి మాట్లాడకపోయినప్పటికీ, ఆ పార్టీ సోషల్ మీడియా విభాగాలు మాత్రం అత్యంత దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గతంలో తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను, చంద్రబాబు పాత రాజకీయాలను తవ్వి తీస్తూ రీల్స్, పోస్టులతో హోరెత్తిస్తున్నారు. నేరుగా విమర్శిస్తే ప్రజల్లో వచ్చే నెగెటివ్ ఇంపాక్ట్‌ను నివారించేందుకు, సోషల్ మీడియా ద్వారా సెంటిమెంట్ మంటను రాజేసే బాధ్యతను కింది స్థాయి కేడర్‌కు అప్పగించినట్లు స్పష్టమవుతోంది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసి, టీడీపీ సానుభూతిపరులకు, సెటిలర్లకు దగ్గరయ్యే ప్రయత్నం చేశారు. దీనికి విరుగుడుగా ఇప్పుడు విపక్షాలు నాగేశ్వర్ ఇష్యూను చేతుల్లోకి తీసుకున్నాయి. తెలంగాణ గడ్డపై ఏపీ నేతల పెత్తనం ఏంటి? అనే పాత నినాదాన్ని మళ్లీ తెరపైకి తెస్తూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏపీ ప్రయోజనాల పరిరక్షకుడిగా, ఏపీ నేతలకు లొంగిపోయిన సర్కార్‌గా ముద్ర వేసే ప్రయత్నం జరుగుతోంది.ముఖ్యంగా పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించడం ద్వారా ఆయన అభిమానులను రెచ్చగొట్టి, తద్వారా వచ్చే ఘర్షణ వాతావరణాన్ని రాజకీయంగా వాడుకోవాలనేది ఈ 'షాడో పాలిటిక్స్' అసలు ప్లాన్ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని సెటిలర్ల ఓటు బ్యాంకును చీల్చడం లేదా ప్రభావితం చేయడమే దీని వెనుక ఉన్న బలమైన వ్యూహం. దశాబ్దం క్రితం ఉన్నంత తీవ్రస్థాయిలో ఇప్పుడు సెంటిమెంట్ రాజకీయాలు పనిచేస్తాయా అనేది పెద్ద సందేహమే. గత పదేళ్లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు పెరిగాయి. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య వ్యాపార, వాణిజ్య లావాదేవీలు విడదీయలేని విధంగా ముడిపడి ఉన్నాయి. నేటి తెలంగాణ యువత కేవలం సెంటిమెంట్ వైపు కాకుండా ఉద్యోగాలు, ఐటీ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు మరియు సంక్షేమం గురించి ఆలోచిస్తోంది. కేవలం వ్యక్తుల మధ్య జరిగే మాటల యుద్ధాన్ని ప్రాంతీయ పోరాటంగా మార్చాలని చూస్తున్న రాజకీయ శక్తుల ఉద్దేశాన్ని సామాన్య ప్రజలు సైతం గమనిస్తున్నారు. ఏపీ రాజకీయాలపై నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలకు సమాధానం అక్కడి నుంచే రావాలి కానీ, దానిని తెలంగాణ సమస్యగా మార్చడం అంటే అభివృద్ధి అజెండా నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఈ పవన్–బాబు టార్గెట్ పాలిటిక్స్ రాబోయే రోజుల్లో మరింత ముదిరే అవకాశం ఉంది. అయితే, ప్రజలు వాస్తవాలను గ్రహిస్తున్న తరుణంలో.. కేవలం సెంటిమెంట్‌ను నమ్ముకుని చేసే ఈ కృత్రిమ రాజకీయాలు ఎంతవరకు ఫలిస్తాయో కాలమే నిర్ణయించాలి.

## వికారాబాద్ జిల్లా కేంద్రంలో విషాదం
## మహావీర్ హాస్పిటల్లో ఐదు నెలల పసిబిడ్డ మృతి



వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మహావీర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఐదు నెలల పసిబిడ్డ మృతి చెందడంతో తీవ్ర విషాదం నెలకొంది. నవాబ్పేట్ మండలం మినాపల్లి గ్రామానికి చెందిన జోగు మధుకర్, మౌనిక దంపతుల ఐదు నెలల పసిబిడ్డ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ మృతి చెందిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పసిబిడ్డ మృతితో ఆస్పత్రి ఆవరణలో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది..

## టీజీఎస్ఆర్టిసి ఉద్యోగుల మహాదీక్ష

హైదరాబాద్ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో టీజీఎస్ఆర్టిసి ఉద్యోగుల మహాదీక్ష ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్నారు. జూన్ రెండవ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీని విలీనం చేయాలంటూ డిమాండ్ చేస్తూ దీక్ష, విలీనం స్పష్టం చేసిన తరువాత ఎన్నికలు పెట్టమని ఎఓజ డిమాండ్. ప్రభుత్వంలో విలీనం చేయు అపాయింట్మెంట్ డేటును వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొందరు వేరే యూనియన్ నాయకులు వాళ్ల స్వార్థం కోసం వాళ్ళ లాభాల కోసం ఎన్నికలు జరపాలని చెప్తున్నారు, కార్మికుల సంక్షేమం కోరుకునే టీజే ఎం యు విలీనం ప్రకటన చేయాలని కోరారు.

## ఫంక్షన్ హాల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

కూకట్ పల్లి కేపి.హెచ్.బి కాలనీ లో సుమారు 2 వేల కోట్ల రూపాయలు విలువ చేసే భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్ముకొని డబ్బు దండుకున్నాడే తప్ప దానిలో 10 శాతం తన నియోజకవర్గానికి కేటాయిస్తే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ రెండున్నర ఏళ్ల కాలంలో రాష్ట్రాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి విషయంలో ముందుకు పోనివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదంటూ ఆరోపించారు. పేదల కోసం తమ ప్రభుత్వంలో కట్టిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ మొత్తం శిథిలావస్థల ఉండడం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫంక్షన్ చేసుకునేందుకు నిరుపేదలకు ఉపయోగపడే వీటిని నిర్లక్ష్యంగా వదిలేయడంతో అధికారులపై అసహనాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు ప్రభుత్వ డబ్బులతో కట్టిన భవనాలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు గా ఉంటున్నాయని ఏ అధికారంతో వారు తాళాలను దగ్గర పెట్టుకుంటున్నారని ప్రశ్నించారు. రాజకీయం అంటే ప్రజలకు మంచి చేసి ముందుకెళ్లాల్సిన వీరు నీచమైన శైలిలో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ తో పాటు జోనల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా అవసరాలను గుర్తించి వాటిని ఉపయోగంలోకి తీసుకొని రావాలని అన్నారు.

## పేకాట శిబిరంపై దాడి..12 మంది అరెస్టు

ఏలూరు నిఘానేత్రం మూడో కన్ను తెరిచింది. నూజివీడులో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేసారు. గత రెండు నెలలుగా పోలీసులు కళ్ళుగట్టి పేకాట రాయుళ్లు పేకాట స్థావరాలను నిర్వహిస్తున్నారు. పక్కా సమాచారంతో స్పెషల్ బ్రాంచ్, రూరల్ సీఐ నాగేంద్ర కుమార్ సిబ్బందితో పేకాట శిబిరంపై మెరుపు దాడి చేసారు. 12 మంది జూదగాళ్లు అరెస్ట్ అయ్యారు. 9 లక్షల 36 వేల రూపాయలు నగదు,21 సెల్ఫోన్లు,5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ సీఐ నాగేంద్ర కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.

నందిగామ శివారు లో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందాడు. పాము కరిచి చనిపోయినట్టు అనుమానం. నందిగామ పోలీసులు కేసు నమోదు చేసారు. మృతుడు నందిగామ పట్టణ గ్రామానికి చెందిన కీసర ఆది. ఇతనికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. మామిడి తోటల్లో కాపలాదారుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.

నందిగామ పట్టణ శివారు పెద్ద బ్రిడ్జి సమీపంలో మామిడి తోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించాడు. సమాచారం అందుకున్న నందిగామ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది దీనిపై నందిగామ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కుటుంబ లో భర్తను కోల్పోవడంతో భార్యా పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## డీఎస్సీ అవకతవకలపై అనంతపురంలో వైసీపీ ఆందోళన

అనంతపురం డీఎస్సీ పరీక్షలో అవకతవకలు జరిగాయయని అనంతపురం లో వైకాపా అందోళనకు దిగింది. కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలె వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జూన్ 2న కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు
### :: జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 1 2026** కలెక్టరేట్మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించే జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 8.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

వేడుకల నిర్వహణకు సంబంధించి వేదిక, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, పారిశు ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సౌకర్యవంతంగా పాల్గొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను ప్రజలకు చాటిచెప్పేలా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## యాదవ చైతన్య వేదిక ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అల్లంల చంటి యాదవ్ నియామకం



**ఏటూరునాగారం, డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 01**యాదవుల, బీసీల సామాజిక, రాజకీయ చైతన్యం కోసం కృషి చేస్తున్న నేపథ్యంలో ఏటూరునాగారం మండలం రోహీర్ గ్రామానికి చెందిన అల్లంల చంటి యాదవ్ను యాదవ చైతన్య వేదిక ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు గోర్రె అఖిలేష్ యాదవ్ ప్రకటించారు.

ఈ సందర్భంగా అల్లంల చంటి యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల అభ్యున్నతి, బీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే బీసీలకు రాజకీయ ప్రాధాన్యం, రిజర్వేషన్ల సాధన కోసం సంస్థ ఆధ్వర్యంలో ఉద్యమాలను బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇల్లు లేని పేదలందరికీ గృహాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం, జెడ్పి సీఈవో జానకి రెడ్డి



**జహీరాబాద్, జూన్ 1 ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు అందరికీ గృహ సదుపాయం కల్పించేందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చేపట్టిందని జెడ్పి సీఈవో జానకి రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని షేకాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో సీఈవో జానకి రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బిక్షపతి, ఎంపీడీవో మహేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇల్లులేని నిరుపేదలందరికీ ఐదు లక్షల రూపాయలు సహాయం అందించి గృహాలు నిర్మిస్తుందని పేర్కొన్నారు. మొదటి విడత గృహప్రవేశాలు ప్రారంభమయ్యాయి. త్వరలో ఇల్లు లేని నిరుపేదలు ఇంకెవరైనా ఉన్నా గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, సిడిసి చైర్మన్ ముబిన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ కోసం భూములిచ్చిన రైతులకు రూ.157 కోట్ల పరిహార చెక్కులు పంపిణీ జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 1:**సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన తూంకుంట రైతులకు చెక్కులు అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి.

సోమవారం కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి తూంకుంట గ్రామంలో 24 ఏకరాలకు గాను రెండవ విడత విడతగా 19726.5 చదరపు గజాల స్థలాన్ని ఇచ్చిన రైతులకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ 157 కోట్ల రూపాయల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ దఫాగా ఈ చెక్కులు అందించడం జరిగిందని, మిగిలిన వారికి తరువాత అందించడం జరుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. తమ భూమికి చదరపు గజం లక్ష రూపాయలుగా ధర నిర్ణయించడంలో కలెక్టర్ చోరవ తీసుకున్నారని రైతులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. తమ భూమి చదరపు గజం లక్ష రూపాయలుగా ధర నిర్ణయించడంలో చొరవ తీసుకున్న కలెక్టర్ ను మరియు తమకు చెక్కులు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన ఎస్ డి సి ఎల్ మాలతిని శాలువాతో రైతులు సన్మానించారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి, జూన్ -01, ప్రజాబలం ప్రతినిధి** :రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జూన్ 2న రాష్ట్రం ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జూన్ 2న జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని, ఉదయం 7.45 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 7.50 గంటలకు గౌరవ వందనం, ఉదయం 7.51 నుంచి 7.58 వరకు అమరవీరులకు నివాళి ఉంటుందని అన్నారు. వేడుకలలో ఉదయం 8 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన, తెలంగాణ జీతాలపన కార్యక్రమాలు ఉంటాయని , ఉదయం 8.16 నుంచి 8.20 వరకు పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రశంసా పత్రాల పంపిణీ ఉంటుందని అన్నారు. అవతరణ దినోత్సవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాజ్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు డీసీపీ రామ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరా అధికారులు శ్రీనాథ్, శ్రీకాంత్,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని ఇద్దరు బాలికలు మృతి

## నందిగామ గ్రామ సమీపంలో విషాద ఘటన



రంగారెడ్డి జిల్లా జూన్ 1: రంగారెడ్డి జిల్లా నందిగామ గ్రామ సమీపంలో రైలు ఢీకొని ఇద్దరు బాలికలు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది షాద్‌నగర్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రీతి (22), చున్మాన్ కుమారి (15) నందిగామ గ్రామంలోని అయ్యప్ప ఆలయ పరిసరాల్లో నివసిస్తున్నారు కట్టెల కోసం వెళ్లిన వీరు రైల్వే పట్టాలు దాటుతున్న సమయంలో హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న ఆంధ్ర ఎక్స్‌ప్రెస్ డౌన్ లైన్‌లో, అదేవిధంగా అప్ లైన్‌లో వస్తున్న గూడ్స్ రైలు ఒకేసారి సమీపించడంతో ప్రమాదానికి గురయ్యారు లోకో పైలట్ కె. శ్రీనివాస్ సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న షాద్‌నగర్ రైల్వే పోలీసులు, 108 అంబులెన్స్ సహాయంతో ఇద్దరినీ షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అయితే అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు లోకో పైలట్ కె. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ - బిఆర్ఎస్ లది 'సుఖ సంసారం

### ఒకరినొకరు కాపాడుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారు

### మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆగ్రహం



హైద్రాబాద్ జూన్ 1. తెలంగాణ రాష్ట్రాన్ని గ పదేళ్లు దోచుకున్న బిఆర్ఎస్, ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీలు తెర వెనుక ఒకరికొకరు సహకరించుకుంటూ "సుఖ సంసారం" సాగిస్తున్నాయని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

బెయిల్ పార్టీగా కాంగ్రెస్:

దేశంలో జాతీయ పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ ఉనికి కోల్పోతోంది. ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ (సోనియా గాంధీ), లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు (రాహుల్ గాంధీ) ఇద్దరూ బెయిల్ మీద ఉన్నారు. ఆ పార్టీలో అనేక మంది నాయకులు జైలుకు వెళ్లి వచ్చినవారే.

కాంగ్రెస్ – బిఆర్ఎస్ ల డూప్ ఫైట్:

తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయి. గతంలో ఫిరాయింపుల సమయంలో బిఆర్ఎస్ కి కాంగ్రెస్ సహకరిస్తే, ఇప్పుడు కాంగ్రెస్ కి బిఆర్ఎస్ సహకరిస్తోంది. ఒకరినొకరు కాపాడుకుంటూ, పైకి మాత్రం కొట్టుకుంటున్నట్టు నటిస్తూ కాలయాపన చేస్తున్నారు. నాటి ఓటుకు నోటు కేసు నుండి నేటి వరకు రాహుల్ గాంధీ అండతోనే ఇరు పార్టీలు కలిసి సంసారం చేస్తున్నాయిని ఎద్దేవా చేశారు.

కుటుంబమంతా అవినీతి ఊబిలో బిఆర్ఎస్ అధినేత (కెసిఆర్) పై అవినీతి ఆరోపణలు వచ్చి, నోటీసులు అందితే విచారణకు వెళ్లకుండా కోర్టుల ద్వారా రక్షణ కవచం పొందేందుకు ప్రయత్నించారు. తండ్రి బాటలోనే కొడుకు (కెటిఆర్) కూడా ఫార్ములా-ఇ రేస్, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, జొన్నవాడ అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ, మియాపూర్ భూములు, ఎంసెట్ పేపర్ లీకేజీ వంటి అంశాల్లో అదే పంథా అనుసరిస్తున్నారు.

జైళ్లు, నోటీసులు, కోర్టులు:

లిక్కర్ స్కామ్ లో కూరుకుపోయి బిఆర్ఎస్ కవిత జైలుకు వెళ్లి వచ్చి విచారణ ఎదుర్కొంటున్నారు. మరోవైపు మేనల్లుడు (హరీష్ రావు) ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై నోటీసులు అందుకొని కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. కాళేశ్వరం విషయంలో సిఎజి (జూ+) లాంటి రాజ్యాంగ సంస్థలు తప్పులు పట్టినా వీరికి చలనం లేదు. నైతికత లేని రాజీనామాలు: గతంలో ఎల్ఆర్ఎస్ వ్యవహారం, కుక్కల కాటుకు చిన్నారులు బలి కావడం, భవనాలు కూలిపోవడం వంటి ఘటనలపై కోర్టులు మొట్టికాయలు వేసినా, సుమోటోగా స్వీకరించినా నాటి పురపాలక శాఖ మంత్రులుగా ఉన్న తండ్రీకొడుకులు కనీసం రాజీనామా చేయలేదు. అలాంటి వారు ఈరోజు బిజెపికి నీతులు చెప్పడం హాస్యాస్పదం.

అరాచక పాలన:

కేవలం అవినీతి మాత్రమే కాదు.. న్యాయవాదుల హత్యల వెనుక, ఖమ్మంలో స్వంత పార్టీ మహిళా నాయకురాలిపై లైంగిక వేధింపుల వెనుక బిఆర్ఎస్ నాయకుల హస్తం ఉందన్న వార్తలు వచ్చాయి. మహబూబాబాద్‌లో మహిళా అధికారులను సైతం నాటి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేధించిన చరిత్ర ఉంది.

కరిగిపోయిన రాష్ట్ర ఆస్తులు - పెరిగిన కుటుంబ ఆస్తులు: 2009 అఫిడవిట్‌లో కెటిఆర్ చూపించిన పదుల కోట్ల ఆస్తి, ఈరోజు వందల కోట్లకు ఎలా పడగలెత్తింది? ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి, ప్రభుత్వ ఆస్తులను కరిగించేసి.. ఈ తండ్రి, కొడుకు, కూతురు, మేనల్లుడు మాత్రం వందల కోట్లు వెనకేసుకున్నారు.

ఒక్కొక్క కుంభకోణం, ఒక్కొక్క నోటీసు నుండి ఈ కుటుంబం తప్పించుకోలేదు. కాంగ్రెస్‌కు 'బి-టీమ్'గా మారి ఎంత సుఖ సంసారం చేసినా, తెలంగాణ ప్రజలను పిచ్చోళ్లను చేయాలని చూస్తే భారతీయ జనతా పార్టీ ఊరుకోదు. వీరి అక్రమాలను, తెరవెనుక సంసారాన్ని బిజెపి ఖచ్చితంగా బట్టబయలు చేస్తుందని, వీరంతాయూ త్వరలోనే చువ్వలు లెక్కబెట్టడం ఖాయమని ప్రభాకర్ గారు హెచ్చరించారు.

# తెలంగాణ రక్షన సేన (టిఆర్ఎస్) పార్టీలో చేరిన వాణి రెడ్డి



హైద్రాబాద్ జూన్ 1; బీసీ సంక్షేమ సంఘం ఓబీసీ మహిళా అధ్యక్షురాలు వాణి రెడ్డి నేడు తెలంగాణ రక్షన సేన (టిఆర్ఎస్) పార్టీలో చేరారు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వాణి రెడ్డికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాణిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాలకు సమన్యాయం జరగడం జరగాలంటే అది కల్వకుంట్ల కవితతోనే సాధ్యమవుతుందన్నారు .టిఆర్ఎస్ పార్టీ పెట్టి పెట్టిన అణతి కాలంలోనే ప్రజాదరణ పొందిన కల్వకుంట్ల కవిత పార్టీ నేడు ప్రజల్లోకి దూసుకెళు ుందని పేర్కొన్నారు. ఆమెపై రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆరాభిమానాలను తాను ముగ్ధరాల్ని ఆయి పార్టీలో చేరినట్లు వాణిరెడ్డి తెలిపారు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలను గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న ధీమాను వాణిరెడ్డి వ్యక్తం చేశారు.

# 7వ ప్రపంచ సాహిత్య తెలుగు మహాసభలకు సుతారపు వెంకట నారాయణకు ఆహ్వానం



హైదరాబాద్ జూన్ 1 :చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో, అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు తెలంగాణ కవుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

సుతారపు వెంకట నారాయణ కు ఆహ్వానం అందింది. ఈ మహాసభలు 2026 జూన్ 6 మరియు 7 తేదీలలో (శనివారం, ఆదివారం) రాజమహేంద్రవరం నగరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా అత్యంత వైభవంగా నిర్వహించబడనున్నాయి.చైతన్య సారస్వత పరిషత్ అధ్యక్షులు, కిమ్స్ మరియు గ్లోబల్ యూనివర్సిటీ అధినేత కె.వి.వి సత్యనారాయణరాజుగారు (శ్రీ చైతన్యరాజు) సౌజన్యంతో, అక్షర తపస్వి, సాహిత్య భూషణ్, నిరంతర సాహితీ యోధుడు, కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్ సారథ్యంలో ఈ మహాసభలు జరగనున్నాయి.

ఈ సందర్భంగా సుతారపు వెంకట నారాయణ మాట్లాడుతూ

తెలుగు కేవలం ఒక భాష మాత్రమే కాదు. అది ఒక జాతి సంస్కృతికి చిరునామా, చరిత్రకు గర్వకారణం. భావాలకు, భాషకు, భవిష్యత్తుకు వెలుగునిచ్చే అక్షర దీప్తి తెలుగు. అలాంటి తెలుగు వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా మరింత ప్రతిష్ఠాత్మకంగా చాటిచెప్పాలనే మహత్తర సంకల్పంతో ఈ మహాసభలు నిర్వహించబడుతున్నాయి. శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక క్రతువులో భాగంగా తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగుసంస్కృతి, తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది కార్యక్రమాలు చేస్తున్న సంగతి విధితమే

మహాసంగమంగా నిలిచే ఈ మహాసభలకు దేశ విదేశాల నుండి ప్రముఖ కవులు, రచయితలు, సాహితీవేత్తలు, కళాకారులు, భాషాభిమానులు పాల్గొననున్నారు. సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచే విధంగా ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరగనుందన్నారు


# బిసికమీషన్ చైర్మన్ ను కలిసిన అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ



హైద్రాబాద్ జూన్ 1; అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల కమీషన్ చైర్మన్ అయిన గోపిశెట్టి నిరంజన్ ని మరియు ఇతర కమిషన్ అధికారులను ఖైరతాబాద్ లోని వారి ఆఫీసులో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల జేసిన కులగణన సర్వే రిపోర్టులో పంచ వృత్తులైన వడ్రంగి, స్వర్ణకార, కమ్మర, కంచరి మరియు శిల్పుల జనాభాను విడి విడిగా కాకుండా ఏకీకృతంచేసి విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ అని ఒకే కులం క్రింద పరిగణించవలెనని మరియు జనాభా దామాషా ప్రకారంగా అన్ని రకాల రిజర్వేషన్ లు కల్పించాలని మనవి చేస్తూ విజ్ఞాపన పత్రము అందజేయడం జరిగినది .దానికి ఆయన సానుకూలంగా స్పందించిన బిసి కమిషన్ చెర్మెన్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి హాజరైన , పడాల సతీష్ చారి అధికార ప్రతినిధి, కనపర్తి లక్ష్మణ్ చారి గౌరవ సలహాదారు, కాసోజు శ్రీనివాస్ చారి ఉపాధ్యక్షులు, కస్తోజు శ్రావణి మహిళా అధికార ప్రతినిధి , మూట కోడూరు పద్మశ్రీ అధ్యక్షులు కల్చరల్ కమిటీ మరియు కె లోకనాథం జుజ మెంబర్ తదితరులు పాల్గొన్నారు .

# ఉద్యోగుల నుండి ఈ హెచ్ ఎస్ చందా వసూలు చేయడం మానుకోవాలి

### తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లజాయింట్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్



హైద్రాబాద్ జూన్ 1:ఈహెచ్ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల నుండి ఒకటిన్నర శాతం చందా వసూలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల స్టేట్ జాయింట్ స్ట్రగుల్ కమిటీ చైర్మన్ తిరుగతం ప్రభాకర్ కన్వీనర్ సయ్యద్ షౌకత్ అలీ, కో- కన్వీనర్లు ఎస్ దేవేందర్, బత్తుల మురళిధర్ గౌడ్, టి హరి కిషన్ తెలిపారు. సోమవారం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ స్ట్రగుల్ కమిటీ సమావేశం రాష్ట్ర సమావేశం కమిటీ చైర్మన్ టి ప్రభాకర్ అధ్యక్షతన హైదరాబాద్లోని రాష్ట్ర కార్యాలయం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని మెజారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లు ఎవరు కూడా ఈ హెచ్ ఎస్ చందా ఇవ్వడానికి సుముఖంగా లేరని, ఇది నియమ నిబంధనలకు విరుద్ధమని వారు తెలిపారు. కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాన్ని సార్వజనికం చేయడం అసమంజసమని వారు ఆక్షేపించారు. ఈహెచ్ఎస్ పై పూర్తి స్థాయిలో చర్చ లేకుండా కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల సమ్మతి అని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ వర్గాల మనోభావాలకు విరుద్ధంగా, ఉద్యోగుల వాటాగా ఒకటిన్నర శాతం చందా మినహించడం ప్రభుత్వపరంగా జరిగిన పెద్ద పొరపాటని, దానికి ఉద్యోగ వర్గాల నుండి వ్యక్తమవుతున్న వ్యతిరేకతే నిదర్శనమని వారు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో 2006 సంవత్సరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాయింట్ స్ట్రగుల్ కమిటీని పునరుద్ధరణ చేయడానికి నిర్ణయం తీసుకున్నామని, త్వరలో భావసారుప్యం గల అన్ని సంఘాలతో చర్చించి, విస్తృత సమావేశం ఏర్పాటు చేసి, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక మరియు పెన్షనర్ల మనోభావాలు కనుగుణంగా విస్తృత కార్యవర్గం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. జేఏసీ అంటే ఉద్యోగుల ఆకాంక్షలకు ప్రతిరూపమని, దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జేఏసీలు అంటే కేవలం భజన సంఘాలుగా, పాలాభిషేకాలు చేసే సంస్థలుగా స్వార్థపరులు తయారు చేశారని, ఇది అత్యంత విచారకరమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నప్పటికీ, నేతలుగా చెలామణి అవుతున్న వ్యక్తులు ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేయడంలో ఘోరంగా వైఫల్యం చెందడం వల్లనే, నేడు రాష్ట్రంలో ఉద్యోగ వర్గాలకు ప్రభుత్వానికి ఎప్పుడూ లేనంతగా అగాధం ఏర్పడిందని, దానిని సరైన నాయకత్వం ద్వారా పూర్తిగా తొలగించి, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వానికి వాస్తవ రూపంలో తెలియజేయడం ద్వారా సమస్యలను అధిగమిస్తామని వారు తెలిపారు. ఈహెచ్ఎస్ పై రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు వైఖరి అవలంబించవద్దని, ఇది భవిష్యత్తు తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, ప్రభుత్వం పట్ల ఉద్యోగుల వ్యతిరేకతను తారాస్థాయికి తీసుకుని పోతుందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి మెజారిటీ ఉద్యోగుల మనోభావాలను గౌరవించి ఈ హెచ్ ఎస్ చందా మినహించడాన్ని ఉపసంహరించుకోవాలని నేతలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక లక్ష్యం

## మొక్కలను నాటుదాం, ప్రకృతిని కాపాడుదాం

## :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 01** ములుగుప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, పర్యావరణ మరియు అటవీ శాఖ కార్యక్రమాల



ప్రారంభం, సమీక్షకు సంబంధించి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వన మహోత్సవం ద్వారా ప్రజల్లో ప్రకృతి సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, యువత, ప్రజలు వన మహోత్సవ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ,ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు, పరిశుభ్రత కార్యక్రమాలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల సంపత్ రావు, ఇన్ఛార్జ్ ఆర్డీఓ ప్రతాప్, జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి::జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 01(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు,ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు,సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు,వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు,జిల్లాలో డివిజన్ వారీగా, కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 05, ఆందోల్ డివిజన్‌కు 01, నారాయణఖేడ్ డివిజన్‌కు 9, జహీరాబాద్ డివిజన్‌కు 20 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు,ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు,జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, జూన్ 01, ప్రజాబలం ప్రతినిధి :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన జి.లక్ష్మీ తాను నాగారంలో కిరాయికి ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నానని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే పెద్దపల్లి మండలం అప్పన్న పేట గ్రామానికి చెందిన పద్మ ప్రస్తుతం తనకు రేషన్ దుకాణం ద్వారా సాధారణ కోట మాత్రమే లభిస్తుందని ఒంటరి మహిళలకు ప్రభుత్వం నిబంధనలు ప్రకారం నెలకు 35 కిలోల బియ్యం కార్డు కింద మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పెద్దపల్లి కు రాస్తూ విచారణ జరిపి అంత్యోదయ కార్డు అర్హత మేరకు మంజూరు చేయాలని అన్నారు. సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె గ్రామానికి చెందిన గంధం రాములు గ్రామంలోని హౌస్ నెంబర్ 5-54, లో నివాస గృహంలో ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ప్రహరీ గోడను అక్రమంగా కూల్చేసారని దీనివల్ల రూ" 3,50 వేలు నష్టం జరిగిందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్కు షాక్.. సభకు అనుమతి నిరాకరణ

మంగళవారం హైదరాబాద్ గచ్చిబౌలిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ నవనిర్మాణ సంకల్ప సభ'కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. తెలంగాణ ఆవిర్భావ వేడుకలు, శాంతి భద్రతల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీంతో జనసేన నేతలు హైకోర్టును ఆశ్రయించాలని యోచిస్తున్నట్లు సమాచారం.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం..

## ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.హెచ్.ఓలకు సూచనలు: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 01(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల నుండి



ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోయిన పక్షంలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే మధ్యవర్తులను నమ్మకుండా తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిరంతరం మానిటరింగ్ చేస్తూ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## తాపీ మేస్త్రీల ఆత్మగౌరవ సభ ను విజయవంతం చేయాలి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలంజూన్ 1:**నిర్మాణ రంగంలో కీలకమైన తాపీ మేస్త్రీల హక్కులు, జీవనోపాధి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు నిర్వహించే 'తాపీ మేస్త్రి ఆత్మగౌరవ సభను' విజయవంతం చేయడం ప్రతి కార్మికుడి బాధ్యత అని, తాపీ మేస్త్రీల ఐక్యతను చాటిచెప్పే ఈ సభను విజయవంతం చేయాలని తాపీ మేస్త్రి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షుడు ఐలన్న పిలుపునిచ్చారు. నాచారం భవన నిర్మాణ కార్మికుల ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐలన్న మాట్లాడుతూ తాపీ మేస్త్రీలను కించపరిచే విధంగా మాట్లాడిన సెంట్రింగ్ కార్మిక నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

తాపీ మేస్త్రీలను అణగదొక్కాలని చూస్తున్నారని ఇది ఎంత మాత్రం సమంజసం కాదన్నారు.జూన్ 8న సోమవారం ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే తాపీ మేస్త్రీల ఆత్మగౌరవసభకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు. గృహ నిర్మాణం లో కేవలం సెంట్రింగ్ నిర్మించి స్లాబ్ వేసే పని చేసే వరకు మాత్రమే సెంట్రింగ్ కార్మికుకు ఉంటారని, కానీ ఇల్లు పూర్తి కావడానికి తాపీ మేస్త్రి ఎంతో ముఖ్యమన్నారు. పది రంగాల కార్మికులకు తాపీ మేస్త్రీలు ఉపాధి కల్పిస్తున్నారన్నారు.

తాపీ మేస్త్రీలను హఠావో, సెంట్రింగ్ కార్మికులను బచావో' అలాగే 'తాపీ మేస్త్రీలు దళారులు' అంటూ కొందరు సెంట్రింగ్ కాంట్రాక్టర్లు నినాదాలు చేస్తూ సమ్మెలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సెంట్రింగ్ కాంట్రాక్టరులు వారి రేట్ పెంచుకోవడం కోసం, ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాల కోసం సమ్మె ఎవరికీ ఇబ్బంది లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సుర వెంకటయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సుకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, నాచారం అధ్యక్షులు టి కృష్ణ, గౌరవ అధ్యక్షులు పి సుబ్బారావు, ఉపాధ్యక్షులు కుంచాల శ్రీను, డి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ప్రభాకర్, కార్యదర్శి మహేందర్, డి మాధవ, ఎం శీను, బి నారాయణ, టీ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో పారదర్శకత, వేగం ఉండాలి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 1:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ మాలతి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి అదనపు కలెక్టరు (122) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కు కవిత కౌంటర్

హైదరాబాద్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత కౌంటరిచ్చారు. రాజధాని కట్టుకునే చేతకాదు కానీ, తెలంగాణలో నవనిర్మాణం చేస్తారా అని నిలదీసారు. రాష్ట్రం విడిపోయింది.. కానీ, ప్రజలు విడిపోలే.. ప్రజల మధ్య చిచ్చుపెట్టొద్దు. లేనిపోని పెత్తనాలు చేయాలనుకుంటే ఊరుకునేది ఉండదని ఆమె హెచ్చరించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి . ఏపీ రాజకీయ నాయకులకు ఏజెంట్. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏపీ నాయకుల్లో భయం ఉండేది. ఇప్పుడు హద్దులు మీరి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు.

ఎక్కడపడితే అక్కడ ఆంధ్రావాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత విగ్రహాలు కూల్చి ఏపీకి పార్శిల్ చేస్తాం. రావచ్చు.. పోవచ్చు, రొయ్యలు అమ్ముకోవచ్చు, షూటింగ్ లు చేసుకుని పోవచ్చు. సెక్రటేరియట్ లో ఏపీ నేతలు చక్రం తిప్పుతామంటే ఊరుకోమని అన్నారు.

# రామప్ప లో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 1 2026 ములుగు**మండలంలోని పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయంలో సరస్వతి పుష్కరల్లో చివరి రోజు సోమవారం కావున రామప్పలో కొలువై ఉన్న శివలింగ దర్శనం కోసం వచ్చి భక్తులకు వేసవికాలం ఉద్దేశించి ఉచిత మజ్జిగ పంపిణీనీ ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు వెల్తున్న భక్తులు తిరుగు ప్రయాణంలో రామప్ప ను సందర్శించే భక్తులకు విజయవాడ పట్టాణానికి చెందిన పెనుమాత్స శ్యామ్ ప్రసాద్ యశోద లక్ష్మి దంపతులు పంపిణి చేయడం అబినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్, ఆలయ సిబ్బంది సంతోష్, దామోదర్, రత్న కుమారి, టూరిస్ట్ గైడ్స్ వెంకటేష్ విజయ్ , టూరిస్ట్ పోలిసులు శ్రీనివాస్, అరుణ్, పురావస్తు శాఖ, గార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు

# మేడారం ఆర్టీసీ బస్టాండ్ లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 1 2026 మేడారం**ములుగు జిల్లా సమ్మక్క సారక్క మేడారం జాతర పరిసర ప్రాంతమైన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 30 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు, మృతుడి ఎడమ చేతి మీద "కీర్తి ప్రియ", కుడి చేతి మీద "కమల "దుర్గా ప్రసాద్" అని పచ్చబొట్లు కలవు , మృతుడి శవన్ని శవ పరీక్ష నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన నార్లపూర్ పోలీసులు. పై ఫోటో లో ఉన్న మృతుడి వివరాలు తెలిసిన వెంటనే నార్లపూర్ పోలీసులకు సమాచారం అందించగలరని పోలీసుల విజ్ఞప్తి. వివరాలు తెలుసుకున్న పిదప 8712670131(ఎస్సై నార్లపూర్ ),8712670132(గ్రా), నెంబర్లకు సమాచారం అందించగలరు.

# బాషా సంయుక్తము కాదు మాది తెలంగాణ నే!



తెలంగాణ' అనే పదం ఇప్పుడు ఒక ప్రత్యేక భౌగోళిక వ్యక్తిత్వంగా, రాష్ట్రంగా, అస్తిత్వ కేతనంగా, ఒక జాతి ప్రతీకగా ఉంది. తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో 'తెలంగాణ' అనే పదం సామూహిక శక్తి సంకేతంగా, సింగిల్ లైన్ ఎజెండాగా, సకలజనులనూ ఉద్దీపింప చేయగలిగింది. 1905లో భారతదేశంలో 'వందేమాతరం' నినాదం ఎంత బలమైన ఐక్యతా స్ఫూర్తిని ప్రజల్లో కలిగించగలిగిందో, జైతెలంగాణ' నినాదం అంతే సంఘటితవైఖరిని తెలంగాణ ప్రజలందరిలో పాదుకొల్పింది. ఇంతటి ప్రభావశీలమైన 'తెలంగాణ' పదం భాషా పరంగా ఎప్పుడు పుట్టింది? దీని ఆవిర్భావం ఎలా జరిగింది? ఈ పదానికి ఉన్న ప్రాచీనత ఏమిటి? అనేవి ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు.

భాషలోని పదాలు, వాటి పుట్టుక, పరిణామాలు గురించి అధ్యయనం చేసే పదోత్పత్తి శాస్త్రం (జ్ఎఎశీశ్రీశీస్త్రఎ) నియమాలను అనుసరించి తెలంగాణ' పదోత్పత్తిని పరిశీలిస్తే ఎన్నో విషయాలు వెల్లడి అవుతాయి. వాటిలో ప్రముఖ చరిత్రకారుడు ఆదిరాజు వీరభద్రరావు తెలుగు నేల అంతటినీ త్రిలింగాల మధ్య విస్తరించిన దేశంగా భావించి కాళేశ్వరం, ద్రాక్షారామం, శ్రీశైలం అనే త్రిలింగశైవ పుణ్యక్షేత్రాల మధ్య ఉండే భాగంగా చెపుతూ, ఈ ప్రాంతం త్రిలింగ దేశంగా,

శివకవిగా ప్రజాసాహిత్యానికి, దేశ సంప్రదాయానికి ప్రాధాన్యత ఇచ్చిన పాల్కురికి తన 'బసవపురాణం'లో రాసిన ఈ ద్విపదలో 'తెనుంగు' 'తెలుగు' పదాలను భాషగా ప్రస్తావించారు.

"ఉరుతర గద్య పద్యోక్తుల కంటె సరసమై బరగిన జాను తెనుంగు చర్చింపగా సర్వసాముస్యముగుటు- గూర్చెద ద్విపదుల తెలుగు మాటలనంగ వలదు వేదముల కొలది యగా జూడుడిలనెట్టులనిన"

అదే విధంగా ఆయనే రాసిన 'పండితారాధ్య చరిత్ర'లో కూడా/ "ఆరూఢ గద్య పద్యాది ప్రబంధ పూరిత సంస్కృత భూయిష్ట రచన మానుగా/ సర్వ సామాన్యంబు గామి జాను తెనుగు విశేషము ప్రసన్నతకు" అని ప్రస్తుతించారు. ఇక్కడ తెనుంగు, తెనుగు' పదాలను భాషగా వ్యక్తీకరించినప్పటికీ ఈ పదాలను ప్రదేశముకు సమానార్థకమైన 'అసము' 'ఆనెము' లను జత పరిస్తే (తెనుంగు ం అసము లేదా తెనుగు ఆనము లేదా తెలుంగా ం అనము) తెలంగానము' అనే ప్రాంత వ్యక్తీకృత పదం ఏర్పడుతున్నది.

ఈ విధంగా 'త్రిలింగ దేశ భావన నుంచి అలాగే 'త్రిలింగ్,

బోధన్, కోటిలింగాల, దూళికట్ట, కొండాపురం, ఫణిగిరి, గాజుల బండ్ల మొదలైన ప్రాంతాలన్నీ ప్రస్తుత తెలంగాణ ప్రాంతంలో ఉన్నవే. యాదృచ్ఛికంగా ఈ ప్రాంతాలన్నీ బౌద్ధ, జైన మత పరమైన అంశాలకు ఆవాసాలుగా ఉండడం విశేషం!

అలాగే క్రీస్తు శకం రెండవ శతాబ్దంలో భారతదేశాన్ని టాలమీ అనే గ్రీకు భౌగోళిక శాస్త్రజ్ఞుడు సందర్శించాడు. టాలమీ తన గ్రంథంలో "త్రిలింగాన్" అనే ప్రస్తావన చేశాడు.

దీనిని కొంతమంది చరిత్రకారులు తెలంగాణకు సంబంధించింది అని భావించారు. అయితే ఆ గ్రంథాన్ని పరిష్కరించిన మరికొంతమంది చరిత్రకారులు ఈ పదం ఒక ప్రాంతానికి సంబంధించిన పేరు కాదని అది గంగా నది పరివాహక ప్రాంతంలోని ఒక నగరం పేరు అని వెల్లడించారు. కనుక టాలమీ ప్రస్తావించిన 'త్రిలింగాన్కు దక్షిణ భారత దేశంలో నెలవైన తెలంగాణకు సంబంధం ఉందా అనే విషయంపై మరింత పరిశోధన జరగాల్సి ఉంది.

ఇక 1870 ప్రాంతంలో బ్రిటిష్ లైబ్రరీలో పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా తన వాదానికి, సిద్ధాంతానికి పదును పెట్టుకున్న వారిలో గొప్ప తత్వవేత్త కార్ల్ మార్క్స్ కూడా ఒకరు. ఆయన ఆ లైబ్రరీలో అధ్యయనం చేస్తున్న కాలంలో తాను రాసుకున్న 'నోట్స్ ఆన్ ఇండియన్ హిస్టరీ' అనే చిత్తుప్రతిలో తెలంగాణ అనే పదాన్ని ఐదుచోట్ల వాడాడు.

తెలంగాణ తెలంగాణే లి

ఆ తర్వాత క్రమంగా తెలంగాణ'గా మారిందని అభిప్రాయపడ్డారు.

అలాగే తెలంగాణం అనే పదం "తిలింగ" లేదా "తెలింగా" మరియు "ఆనము" (అంటే ప్రదేశం) అనే పదాల కలయికతో వచ్చిందని చెప్పడానికి భాషాపరంగా యుక్తత

'త్రిలింగా' శబ్దమే క్రమంగా 'తిలింగాన'గా మారి 'తెలంగాణ'గా వ్యవహారంలోకి వచ్చిందని అనిపిస్తుంది. ఈ కోణం నుంచి అలోచిస్తే త్రిలింగ ్న ఆనము (ప్రదేశము) = త్రిలింగానము అనే భావన నుంచి తెలంగాణా పేరు క్రమంగా రూపాంతరం చెంది ఉండవచ్చు అనేది ఒక వాదన. ద్రావిడ భాషలో "తెలుగు" అంటే "దక్షిణం" అనే అర్థం ఉంది. తెలుగు ప్రాంతం అనగానే దక్షిణ ప్రాంతం అనీ, 'ఆనం' అంటే ప్రదేశం అనీ, తెలుగు ఆనం అంటే దక్షిణ ప్రాంతంలోని భూభాగము అని కూడా తెలుస్తుంది.

మహమ్మదీయ చరిత్రకారులు ఈ భూభాగాన్ని 'తిలింగ్' అని వ్యవహరించారు. అంటే తిలింగ్ ప్రాంతవాసులు తైలంగులుగా, తెలంగాణులుగా క్రమంగా పిలువబడ్డారు అనేది మరొక వాదన.

ఇలా 'త్రిలింగ', 'తిలింగ, 'తెలింగ, తెలంగు తెనుంగు, తెనుగు పదాల నుండీ తెలంగాణ' పదం ఆవిర్భవించిందనేది నిరూపణ అవుతున్నప్పటికీ సాహిత్యపరంగా ఈ పదాల ప్రస్తావన మనకు పురాణాల కాలం నుండే కనిపించడం విశేషం.

అష్టాదశ పురాణాలలో ప్రముఖ పురాణం 'స్కందపురాణం. ఇందులో త్రిలింగ దేశం ప్రస్తావన మనకు కనిపిస్తుంది. శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరం మహేంద్రగిరి ప్రాకారంగా ఉన్న దేశం త్రిలింగ దేశమని ఈ పురాణంలో ఉటంకించగా, వాయు పురాణంలో "తిలింగుల జనపదం" అనే పేరుతో ప్రస్తావించారు. ఇది భారతదేశ మధ్య భాగంలో ఉన్న జనపదాలలో ఒకటిగా ఈ పురాణం పేర్కొంది. ప్రస్తుత భౌగోళిక విస్తరణను అనుసరించి చూసినా ఇది సరిగానే ఉన్నట్లుగా అనిపిస్తుంది. నన్నయ రాసిన శ్రీ మదాంధ్ర మహాభారతంలోని ఆది పర్వంలో కూడా త్రిలింగ ప్రాంత ప్రస్తావన మనకు కనిపిస్తుంది.

దేవగిరిని పాలించిన యాదవ రాజుల మంత్రి హేమాద్రి తాను రాసిన "వ్రత ఖండం" అనే గ్రంథంలో ఈ త్రిలింగ పదాన్ని ప్రయోగించారు. ఆయన కాకతీయ ప్రభువు రుద్ర దేవున్ని "త్రిలింగ అధిపతి'గా వర్ణించాడు. త్రిలింగములకు ఆలయాలను నిర్మించిన ప్రదేశాన్ని పరిపాలించే కాకతీయ ప్రభువుని త్రిలింగ అధిపతిగా ఇక్కడ చెప్పారు. త్రిలింగ, తిలింగకు రూపాంతరంగా భాషావేత్తలు చెప్పిన తెనుంగు, తెనుగు, తెలుగు, పదాలను 13వ శతాబ్దికి చెందిన పాల్కురికి సోమన కూడా తన రచనలలో ఉదహరించాడు

'తెలింగ్, తెలుగు' వంటి పదాల నుంచి కూడా 'తెలంగాణం' అనే పదము రూపాంతరం చెందిందని చెప్పడానికి కావలసిన సాహిత్య ఆధారాలు, చారిత్రక ఆధారాలు మనకు లభిస్తున్నాయి.

గోండ్వానా భూమిలో భాగంగా తెలంగాణా ప్రాంతం మొదటి నుంచీ ప్రత్యేక భౌగోళిక, నైసర్గిక విశిష్టతలను కలిగి ఉన్నప్పటికీ, ఆ ప్రాంతానికి మాత్రం తెలంగాణా అనే పేరు మాత్రం ఏర్పడలేదు. షోడశ మహా జనపదాలు రూపొందిన క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికే తెలంగాణా ప్రాంతం "అస్మక రాజ్యం'గా ఒక మహాజనపదంగా గుర్తింపు పొందినప్పటికీ తెలంగాణగా దానికి గుర్తింపు రూపొందలేదు. అయితే భౌగోళికంగా ఉనికిలో ఉన్న తెలంగాణ ప్రాంతానికి గుర్తింపు పరంగా, పేరు పరంగా 'తెలంగాణ'గా ఎప్పటి నుంచి ఉనికి ఏర్పడింది? - అనేది చాలా కాలంగా చరిత్రకారులను, పరిశోధకులను వేదిస్తున్న ప్రశ్న. ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ మనకు లభిస్తున్న సాహిత్య చారిత్రక, శాసన ఆధారాలను అనుసరించి తెలంగాణ' ప్రాంతంగా ఏ కాలం నుంచి ఉనికిలో ఉంది? రాజ్యంగానో, ప్రదేశంగానో ఎప్పటి నుంచి వాడుకలో ఉంది? అనే ప్రశ్నలు ఎంతో ఉత్సుకతను కలిగిస్తాయి.

ఆమాటకొస్తే భాషాపరంగా, తెలంగాణ' అనే పదానికి ఉండే ప్రాచీనత గురించి ఎన్ని చారిత్రక, సాహిత్య పరిశోధనలు జరిగాయో, ప్రాంత పరంగా 'తెలంగాణ' అనే అంశంపై కూడ అన్నే చారిత్రక సాహిత్య పరిశోధనలు జరిగాయి. వాటిలో సాహిత్య ఆధారాల ప్రాతిపదికగా జరిగిన పరిశోధనలు, శాసనపరమైన ఆధారాల ప్రాతిపదికగా జరిగిన పరిశోధనలు ప్రధానమైనవి.

సాహిత్య ఆధారాల విషయానికొస్తే 'తెలంగాణ' అని కాక పోయినా, తెలంగాణాలోని ఇతర ప్రాంతాల ప్రస్తావన మొదటిసారిగా చేసినది ఓ విదేశీ యాత్రికుడు కావడం. విశేషం! అతనే మెగస్తనీస్, క్రీస్తుపూర్వం 4వ శతాబ్దిలో భారతదేశానికి వచ్చిన గ్రీకు రాయబారి మెగస్తనీసు 'ఇండికా' అనే గ్రంథాన్ని రాశాడు. అలాగే ఆ తర్వాత 3వ శతాబ్దిలో వచ్చిన ప్లినీ అనే మరో విదేశీ యాత్రికుడు కూడా తన యాత్ర విశేషాలను గ్రంథస్థం చేసారు. వీరు వారి గ్రంథాలలో భారత దేశానికి సంబంధించిన ఆకాలంనాటి ఎన్నో విశేషాలని చెపుతూ, దక్షిణ భారతదేశంలో ఒక శక్తివంతమైన ప్రాంతం ఉందని, దాని పరిధిలో అనేక గ్రామాలు, 30 పైగా పట్టణాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలా వారు పేర్కొన్న పట్టణాలలో 1857లో భారత దేశంలో సంభవించిన ప్రథమ స్వాతంత్ర సంగ్రామంపై ఎంతో ఆసక్తిగా ఎన్నో విషయాలను అధ్యయనం చేస్తున్న క్రమంలో కార్ల్ మార్క్స్ ఈ అంశాలను ప్రస్తావించాడు అని తెలుస్తోంది.

ఇక క్రీస్తుశకం 1310 ప్రాంతంలో ఢిల్లీ సుల్తానుల కాలము నాటి చరిత్రకారుడు, కవి ఆమీర్ ఖుస్రో రచనల్లో కూడా తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన పదాల ప్రస్తావన కనిపిస్తుంది. కాకతీయ సామ్రాజ్యం మీదికి ఢిల్లీ సుల్తానుల దండయాత్రలు 1310-1312లో ఆ తర్వాత 1320-1323 ప్రాంతాలలో జరిగాయి. అందులో అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో అంటే 1310-1312 మధ్యకాలంలో దక్షిణ భారతదేశంపై జరిగిన దండయాత్రలలో సేనాధిపతి మాలిక్ కాఫర్ సైన్యం దక్షిణభారతం వైపు దండయాత్రకు వచ్చిన సమయంలో వారితో పాటు వచ్చిన చరిత్రకారుడు అమీర్ ఖుస్రో, ఆయన తన రచనల్లో తమ దండయాత్ర లక్ష్యం "తిలింగ్ అని, దాని రాజదాని "ఆరంగల్' కోట (ఆనాటి ఓరుగల్లు. నేటి వరంగల్) ఎంతో గొప్పగా ఉందని ప్రస్తావించాడు. ఆయన తన రచనల్లో ఆరంగల్ కోట వంటి కోటను తాను అంతకుముందు ఎక్కడా చూడలేదని కూడా ప్రశంసించాడు.

అలాగే 1323లో కాకతీయ సామ్రాజ్యం పతనమైన తర్వాత ప్రతాపరుద్రుడిని బందీగా తీసుకెళ్లినపుడు అతని సైన్యాధ్యక్షుడు గన్నమ నాయుడు (అతనికి యుగంధరుడు అనే మరొక పేరు కూడా ఉంది) ఇస్లాం మతం పుచ్చుకుని తన పేరును 'మాలిక్' మక్బూల్గా మార్చుకున్నాడు అని తెలుస్తోంది. దీనికిగాను ఆనాటి ఢిల్లీ సుల్తానులు గన్నమ నాయుడు/ యుగంధరుడు/మాలిక్ మక్బూల్ కు ఒక బిరుదును ప్రదానం చేశారు. ఆ బిరుదు పేరు 'ఖాన్-ఏ తెలంగాణ! ఈ ప్రస్తావనను అనుసరించి తెలంగాణ పేరుకి చారిత్రకంగా ఒక నిర్దిష్ట ప్రామాణికత 13వ శతాబ్ది నాటికి వచ్చిందనే విషయం స్పష్టంగా తెలుస్తోంది.

ఇక, శాసనపరమైన ఆధారాల విషయానికొస్తే, ప్రాంతంగా తెలంగాణ పద ప్రస్తావన మొదటిసారి పూర్వ మెదక్ జిల్లా రామచంద్రపురం మండలం తెల్లాపూర్ గ్రామంలో బయల్ప డింది. అక్కడ నిర్మించిన దిగుడుబావి ముందర ఒక శాసనం వెలుగు చూసింది. ఆ శాసనం తెల్లాపూర్ శాసనంగా పురావస్తు శాఖ వారు నిర్ధారించి, ఇది క్రీస్తుశకం 1417లో వేసినట్లుగా ధ్రువీకరణ చేసారు. భారతీయ కాలమానం ప్రకారం హేవిళంబి నామ సంవత్సరం మాఘ శుద్ధ దశమి నాడు వేసిన ఈ శాసనంలో స్తంబానికి ఒకవైపు మొత్తం ఇరవై నాలుగు పంక్తులలో ఉన్న వ్యాఖ్యానంలో ఒకచోట "తెలంగాణ" అనే పదం ఉండటం విశేషం! ఇలా ప్రస్తుత కాలపు పిలుపుతో సంపూర్ణంగా తెలంగాణ'ను ప్రస్తావించిన తొలి శాసనంగా తెల్లాపూర్ శాసనం ప్రత్యేకతని సంతరించుకుంది.

అలాగే ఈ శాసన కాలానికి దాదాపు 30ఏళ్ల తర్వాత వేయబడిన మరొక శాసనం వెలిచెర్ల శాసనం. దీనిని క్రీస్తుశకం 1516లో ప్రతాపరుద్ర గణపతి వేయించారు. ఈ శాసనంలో తెలంగాణ అనే పదం ప్రయోగించబడినట్లుగా ఆధారాలున్నాయి.

అలాగే క్రీస్తు శకం 1358వ సంవత్సరంలో వేసిన శ్రీరంగం తామ్ర శాసనంలో కూడా 'తెలింగ దేశ అనే పదాలతో తెలంగాణ ప్రాంత ప్రస్తావన ఉందని తెలుస్తోంది. ఇక శ్రీకృష్ణదేవరాయల కాలంలో కూడా తెలంగాణ ప్రాంత ప్రస్తావన ఉన్నట్లుగా పురావస్తు ఆధారాలు మనకు నిరూపిస్తున్నాయి. రాయలు వేసిన శాసనాలలో తిరుమల లోని 1517 శాసనంలో 'తెలంగాన్యపు దుర్గాలు" అనే మాట ప్రస్తావించబడింది.

ఇలా 'తెలంగాణ' పదం ప్రాచీనత సాహిత్య ఆధారాలను అనుసరించి పురాణాల కాలం నుంచి, శాసన ఆధారాలను అనుసరించి 13వ శతాబ్దం నుంచి అమలులో ఉన్నదని తేటతెల్లం అవుతున్నది. ఈ దిశగా మరింత పరిశోధన, పరిశీలన జరగాల్సిన అవసరం కూడా ఉన్నది.

సీనియర్ జర్నలిస్ట్ వెంకటయోగి రఘురామ్.

# మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య

సికింద్రాబాద్.. మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రవణ్ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. సంజీవయ్య నగర్ కు చెందిన శ్రవణ్ తన స్నేహితుడైన నిఖిల్ తో కలిసి మద్యం సేవించినట్లు పోలీసులు తెలిపారు. నిన్న రాత్రి మద్యం సేవించిన అనంతరం ఇద్దరి మధ్య మాట మాటా పెరగడంతో నిఖిల్ తన వద్ద ఉన్న కత్తితో విచక్షణ రహితంగా శ్రవణ్ పై దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మరణించాడు. మద్యం సేవించిన మత్తులో ఈ గొడవ తలెత్తి వాగ్వాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న మారేడుపల్లి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇద్దరి మధ్య కొన్నాళ్లుగా గొడవలు జరుగుతున్న నేపథ్యంలో ఈ హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ ఏర్పాట్లను పరిశీలించిన ఈవో

వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వేసవి సెలవులు ముగింపు దశకు చేరుకోవడంతో విద్యార్థులు తిరిగి పాఠశాలలు,హాస్టళ్లకు వెళ్లే ముందు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఉదయం నుంచే భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రుద్రాభిషేకం, అన్నపూజ, నిత్య చండీహోమం, నిత్య కల్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చన, ఆకుల పూజ తదితర విశేష పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ ఈవో ఎల్. రమాదేవి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం, కోడె మొక్కుల క్యూలైన్ల వద్ద ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూలైన్లు, ఇతర సౌకర్యాలపై అధికారులను ఆదేశించారు.

# హరీష్ రావు జన్మదినం సందర్భంగా అజ్మీర్ దర్గాకు చాదర్ సమర్పణ



**జహీరాబాద్, జూన్ 1 ప్రజాబలం ప్రతినిధి :** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు జన్మదినం ఈ నెల 3వ తేదీన జరగనున్న సందర్భంగా, ఆయన ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు మరియు ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ అజ్మీర్ షరీఫ్ దర్గాకు సమర్పించనున్న పవిత్ర చాదర్‌ను నేడు మైనార్టీ నాయకులు హరీష్ రావు గారిని కలిసి ఆయన చేతుల మీదుగా స్వీకరించారు.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హరీష్ రావు గారు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు. అజ్మీర్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక దువాలు నిర్వహించి, ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, రాజకీయ జీవితంలో మరిన్ని విజయాలు కలగాలని ప్రార్థించనున్నట్లు తెలిపారు. చాదర్ స్వీకరణ అనంతరం మైనార్టీ నాయకుల బృందం అజ్మీర్‌కు బయలుదేరింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎం ఎఫ్ సి సభ్యులు మహమ్మద్ ఇంతియాజ్ ఇసాక్, మహమ్మద్ అక్బర్ హుస్సేన్, న్యాయవాది మహమ్మద్ హకీం, మాజీ జెడ్పిటిసి మహమ్మద్ ముక్తార్ అహ్మద్, డి ఆర్ యు సి సి సభ్యులు షేక్ ఫరీద్, నాయకులు మహమ్మద్ అమ్జద్ మహమ్మద్ మైరాజ్, తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం మైనార్టీ వర్గాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, హరీష్ రావు పట్ల ఉన్న అభిమానాన్ని చాటిందని నాయకులు పేర్కొన్నారు.

# షైన్ స్టూడియో బ్యానర్ పై సినిమా చిత్రీకరణ

## రామప్పలో క్లాప్ కొట్టి ప్రారంభించిన మంత్రి సీతక్క తనయుడు సూర్య

## రామలింగేశ్వర స్వామికి సినిమా యూనిట్ బృందం ప్రత్యేక పూజలు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 01 ములుగు** షైన్ స్టూడియో బ్యానర్ పై రూపొందుతున్న "ప్రొడక్షన్ నెం. 2 సినిమాను ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంలో సోమవారం మంత్రి సీతక్క తనయుడు సూర్య, రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ లు ముఖ్యఅతిథులుగా హాజరై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..



. ములుగు జిల్లా ప్రాంతంలో షైన్ స్టూడియోస్ బ్యానర్ పై సినిమాను చిత్రీకరించడం అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లా ప్రాంతంలో పుణ్య, పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని వారు పేర్కొన్నారు. సమాజానికి చక్కటి సందేశాన్నిచ్చే సినిమాను ములుగు జిల్లా ప్రాంతంలో తీయడం సంతోషించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. అనంతరం వారు సినిమా యూనిట్ బృందంతో కలిసి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు చిత్ర యూనిట్ సభ్యులతో పాటు అతిథులకు స్వామివారి ఆశీర్వచనాలను,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, ప్రొడ్యూసర్ వేణు యాదవ్, హీరో అజయ్, మూవీ డైరెక్టర్ నేరెళ్ల దేవేందర్, కో డైరెక్టర్ ఆర్య అరవింద్, లిరిక్స్ రైటర్ రాజ్ కుమార్, మూవీ ఎడిటర్ యూనిక్, డిఓపి తరుణ్, అసిస్టెంట్ డైరెక్టర్ లోకేష్, ప్రొడక్షన్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతమ్, సిద్ధు, రఘు, రాహుల్, రఘుపతి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 01(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/సంగారెడ్డిలో తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపారు, ఎక్కువగా పొగాకు వాడకములో ప్రపంచ దేశాలలో భారతదేశంలో ఒకటని,యువత పొగాకు దాని పదార్థాలను ఉపయోగించి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని,ధూమపానం మరియు మద్యపానం ఆరోగ్యానికి హానికరమే కాకుండా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని,ప్రధానంగా ధూమపానం చేసేవారి పక్కన ఉండి ఆ పొగను పీల్చే వారికి కూడా క్యాన్సర్ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పొగాకు ఉత్పత్తులను అమ్మిన, కొన్న నేరమే నేటి యువత ధూమపానము, మద్యపానము బారిన పడకుండా జాగ్రత్త పడాలని ,అప్పుడే ప్రమాదకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు దూరంగా ఉండటమే కాక మానసికంగా మరియు శారీరకంగా ఆనందకరమైన జీవితాన్ని గడపవచ్చునని ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు వాడకానికి సంబంధించి అవగాహన కల్పించడానికి ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు

## పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 01(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో పర్యావరణ అవగాహన, ప్రకృతి సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు,సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో అడిషనల్ కలెక్టర్లు సంగీత,పాండు, జిల్లా అటవీ శాఖ అధికారితో





కలిసి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు,జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్ కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు,విద్యా సంస్థలలో క్విజ్ పోటీలు, పర్యావరణ అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు,యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో పర్యావరణ అవగాహన సదస్సులు, ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు,ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వనమహోత్సవం, అధిక సాంద్రతతో మిశ్రమ మొక్కల నాటకం, గృహావసర మొక్కల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నారు,అలాగే మంజీరా వన్యప్రాణి అభయారణ్యం, కమలాపూర్ సరస్సు ప్రాంతాల్లో ప్రకృతి సందర్శన కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాల ద్వారా పర్యావరణ హిత ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు,గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో విస్తృత స్థాయిలో మొక్కల నాటడం, అటవీ అగ్నిప్రమాదాల నివారణపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మంజీరా పర్యావరణ విద్యా కేంద్రం, అటవీ నర్సరీ, వన దర్శిని కేంద్రాలకు ఎక్స్‌పోజర్ విజిట్లు నిర్వహించి ప్రకృతి, జీవవైవిధ్య పరిరక్షణపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు,జూన్ 12న జరిగే ముగింపు కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు సేవలందించిన స్వచ్ఛంద సంస్థలు,విద్యార్థులు, పాఠశాలలకు, వ్యక్తులకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు,పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతని,జిల్లాలో ప్రజలు,యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,సమావేశం అనంతరం పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం కోసం కృషి చేస్తామని అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి:జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 01(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు,సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె.లలితాదేవి సూచించారు,సోమవారం ఆమె జోగిపేట్ ఏరియా ఆసుపత్రితో పాటు తాలేల్మ, నేరేడిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు,అనంతరం





ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు,ఆయా ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా, సకాలంలో అందించాలని, వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు సిబ్బంది సమయం పాలనపాటించాలని స్పష్టం చేశారు, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com